VISALAANDHRA VIJAYAWADA—Phone No 376

రిజిష్టర్డు నెం. 6097 4 పేజీలు : ఒక అణా

విశాలాంధ్ర

సంపుటి 1 ★ విజయవాడ మంగళవారం, జనవరి 27, 1953 ★ సంచిక 216

"ఫర్ ఎ లాస్టింగ్ పీస్ - -
- ఫర్ ఎ పీపుల్సు డెమోక్రసీ"

[ప్రకటించబోతున్న 19 భాషలలో ప్రతివారం వెలువడే కామన్ ఫారం పత్రిక]

ఇంగ్లీషు ప్రతి సంచికం చందా నాలుగు రూపాయలు మాత్రమే

ఈ క్రింది అడ్రసుకు చందా పంపితే సరాసరి బుకింగ్ పోస్టు పద్ధతిలో విశాఖపట్టణం నుండి మీకు పోస్టు చేయబడుతుంది

పీపుల్సు పబ్లిషింగ్ హౌస్ లిమిటెడ్ బొంబాయి 4

అనంతపురంలో జస్టిస్ వాంచూ

అనంతపుర, జనవరి 26

జస్టిస్ వాంచూ గుత్తినుండి నేడిక్కడకు వచ్చినపుడు "ఆంధ్ర ప్రాంతంలోనే ఆంధ్ర రాజధాని", "ఉగాదినాటికి రాష్ట్ర ఏర్పరచాలి" అనే నినాదాలతో ప్రజలు అతి ఘనస్వాగతం ఇచ్చారు. "కర్నూలే రాజధాని" అనికూడా కొందరు నినాదాలు చేశారు. అనంతరం అర్బన్ ఇజ్జీ గ్ కాలేజీ భవనాలను, జిల్లాకోర్టును, అధికారుల నివాసానికి అనువైన ఖాళీ ప్రదేశాలను వాంచూ పరిశీలించారు. కార్యవర్గ సభ్యులు, మున్సిపల్ కౌన్సిల్, జిల్లా కమ్యూనిస్టుపార్టీ ఇతర ప్రజాసంస్థల మెమొరాండములు సమర్పించారు.

నూతనాంధ్రరాష్ట్ర ఉద్యోగాలలో ఆంధ్రులకే మొదటిప్రాధాన్యత

ఇవ్వాలని 3 వ రాష్ట్ర నాన్ గజిటెడ్ ఉద్యోగుల మహాసభలో తీర్మానం ఆమోదం

★★

ప్రత్యేక పబ్లిక్ సర్వీస్ కమిషన్ వుండాలని సూచన

ఏలూరు, జనవరి 25

నూతనాంధ్రరాష్ట్రంలో ప్రభుత్వోద్యోగాలవిషయంలో మొదటిప్రాధాన్యత ఆంధ్రవుద్యోగులకే యివ్వాలని కోరుతూ నేడిక్కడ సమావేశమైన 3 వ ఆంధ్ర రాష్ట్ర నాన్ గెజిటెడ్ ఆఫీసర్ల మహాసభ తీర్మానించింది

ఈ సందర్భంలో జస్టిస్ వాంచూకు యీ క్రింది మెమొరాండంను సమర్పించాలని కూడా మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. మెమొరాండంను తూర్పు కృష్ణా యస్ జి ఓ సంఘ కార్యదర్శి శ్రీ వి వి యస్ సోమయాజులుగారు ప్రతిపాదించారు. చర్చా సంకలనం కొన్ని మార్పులతో మెమొరాండం ఆమోదించబడింది.

మెమొరాండంలో యీ క్రింది విషయాలు పొందుపరచబడ్డాయి.

"కె ఎం పి పిపోర్టులో ఇచ్చిన అంకెలనుబట్టి రాష్ట్రంలోనూ, సెక్రటేరియట్‌లోనూ వున్న నాన్ గెజిటెడ్ ఉద్యోగులలో సుమారు 15 శాతంలు, నాన్ గెజిటెడ్ ఉద్యోగులలో 14 శాతంలు మాత్రమే ఆంధ్రు లున్నారని తెలుస్తుంది 17-7 85 వ నేపద తెలుపబడిన 1166 పి ఎస్ సంఖ్యగల జి ఓ లో ఆంధ్రుల సంఖ్య మూడో శాతంవుండాలని చెప్పబడి ది మదరాసు మినిస్టీరియల్ సర్వీస్ రూల్సులో 29 వ రూలు, మద్రాసు సెక్రటేరియట్ సర్వీస్ రూల్సులో 30 వది అనే విషయాన్ని తెలుపుతున్నాయి

"ఎన్నో ప్రభుత్వ శాఖలలో-(ఉదా॥ సర్వే, భూమి రికార్డులు) ఆంధ్రులకు ఉద్యోగాలు లేనేలేవు పబ్లిక్ వర్క్సు, ఇంజనీరింగ్, లోకల్ ఫండు అకౌంట్సు, ఆడిట్ మొదలయిన శాఖలలో ఆంధ్రులు చాలా తగ్గిపుంటే వున్నారు దీనివలన ఆయా శాఖలలోని ఉద్యోగుల అభివృద్ధి అరికట్టబడుతూంది వారి శక్తికి విని యోగ కలేకుండా పోతూంది.

"రాష్ట్రంలోను, సెక్రటేరియట్ ఆఫీసులలోను ఆంధ్రులసంఖ్య తక్కువగా వుండడాన్ని అవకాశంగా తీసుకొని కొత్తరాష్ట్రంలో పైవారిని ఉద్యోగాలలోకి తీసుకోకుండా ప్రయత్నం వుంది ఆంధ్రులకు పాడుగుణా అన్యాయం జరుగుతూనే వచ్చింది. అందువేత వారికి న్యాయంగా కలగవలసిన సౌకర్యాలను ఇప్పుడేనా కలిగించాలి లేకపోతే నూతనరాష్ట్రం ఏర్పరచడంలోని ఉద్దేశమే విఫలం అవుతుంది.

తెలుగు మాతృభాషగా కలవారే ఆంధ్రులు

"ఆంధ్రుడనేవాడు చాలా విశాలంగా తీసికోబడుతూంది. తెలుగు, భాషయనూ, చదవటమూ మాత్రం నేర్చిన వారల్లా ఆంధ్రులనగానే లెక్కించబడుతున్నారు. దీనివలన ఆంధ్రోద్యోగులు నష్టపడుతున్నారు కనుక ఆంధ్రుడెవ్వడు, కాదనాయనేది నిర్ణయించడానికి అతని మాతృభాష తెలుగేనాయనేది చూసి, నిర్ణయించాలి ఆ ప్రదేశాలని ముస్లిములను ఆంధ్రులను గానే చూడాలి కనుక నూతన రాష్ట్రంలో ఉద్యోగాల విషయము వచ్చినప్పుడు వీరిని గమనించాలని మా కోరిక

"మాతృభాషలో పరిపాలనాధ్యక్షతలో రాలేక పడిపి చదువుకోలేకనూతన రాష్ట్రనిర్మాణంలో ప్రధానోద్దేశం ప్రభుత్వ శాఖల ప్రధానోద్యోగులుగా ఆంధ్రేతరులు తీసికోబడితే ఈ పునరేకం విఫలం అవుతుంది అన్నిశాఖలలోని వుద్యోగాలలో ప్రధాన స్థానాలలోనూ కాకుండా అన్నిటా ఆంధ్రులనే నియమించడం చాలా అవసరం

ప్రభుత్వ కర్తవ్యం

నూతన రాష్ట్రంలో ఆంధ్రోద్యోగుల రక్షణకు ఈ దిగువ రక్షణలు కల్పించాలని కోరుతున్నాము

క ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేకంగా పబ్లిక్ సర్వీస్ కమిషన్ వుండాలి దానికి ఆంధ్రులనే నియమించాలి

చ (అ) ఆంధ్ర రాష్ట్రంలోని శాఖల నెందరెందరు ఉద్యోగు లవసరమో మొదటనే నిర్ణయించాలి

(ఆ) ఆ సంఖ్య తేలుస్తే, అటూ శాఖలలో ఎందరెందరు పనిచేస్తున్నారో, ఎందరు కొత్తవారు శాఖలో చేర్చుకోవచ్చును

(ఇ) ఉద్యోగాలలోకి అవసరమైన వారిని ఆంధ్రదేశంలోనే తీసుకోవాలి ఆంధ్రదేశంలో సమర్థులు, అర్హులు లేకుండుంటే తప్పనాలి

టి ప్రభుత్వ శాఖల నిర్వాహణకు అవసరమయిన గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులను తీసుకోనేటందుకు ఈ దిగువ పద్ధతులు అవలంబించాలి

అ మద్రాసు సెక్రటేరియటునుంచి ఇతర రాష్ట్ర అధికారులనుంచీ ప్రతిపాదనలు పొందో, ఇతర విధంగానో జిల్లాలకు పంపిన ఆంధ్రులను తమ మొదటి అధికారులకు విధించాలి (వారి మొదటి స్థానాలను రద్దుపరచకుండా లేదా) అలా చేయడంవలన దిగువ వుద్యోగాలలోకి ఆంధ్రులనే తీసుకోవడం సాధ్యం అవుతుంది

ఆ సెక్రటేరియటులోను, ఇతర రాష్ట్ర అధికారులలోను వున్న విద్యార్హత గల ఆంధ్రులకు వారి పైవుద్యోగాల నివ్వాలి

వయః పరిమితి పెంచాలి

ఇ పైనుత్రాలను అనుసరించి, ఆంధ్రోద్యోగులు కొరతఏర్పడితే పాంతిక స్వభావంగల గెజిటెడ్, నాన్ గెజిటెడ్ వుద్యోగాలకు రిటైర్ అయిన ఆంధ్రోద్యోగులనే నియమించాలి వయః పరిమితి నిబంధనలను సడలించి వారిని నియమించాలి పరిపాలనా దృష్ట్యా వారిని 60 ఏళ్ళు వచ్చేవరకూ ఉద్యోగాలలో వుంచవచ్చు కేంద్ర ప్రభుత్వోద్యోగులలోని ఐ ఎ ఎస్, ఐ సి ఎస్ ఉద్యోగులకు అవధిమితిని అనుసరిస్తున్నారు ఇతరులను తీసుకోవడంవల్ల ఇలాచేస్తే ప్రభుత్వోద్యోగాలలోని ఆంధ్రయువకులకు త్వరలోనే అభివృద్ధి కలుగుతుంది

ఈ ఇంక సాంకేతికములుగాని ఇతర ఉద్యోగాలలోకి న్యాయశాఖలోను, సివిల్ సర్వీసులలోను పనిచేసే ఆంధ్రులను తీసుకోవాలి ఇక్కడ ఒక్కవిషయం గమనించాలి మూళ్ళయి వుంది డిప్యూటీ కలెక్టరులను తెలుగు దేశానికి తిప్పి పంపేశారు కాని ఆ త్రేతర ప్రాంతాలలోకి పంపివేయబడినవారి సంఖ్య అయిదు మాత్రమే డిప్యూటీ కలెక్టర్లను పైవుద్యోగాలకు తీసుకోవడం పోతే ఎన్నో స్థానాలలో పనిచేస్తున్న వారిని కిందికి నెట్టబడి తక్కువుంది. దీని దెబ్బ నాన్ గెజిటెడ్ వుద్యోగులకు కూడా తగులుతుంది

త క్రింది వుద్యోగాలలోకి ఎంకరినో సూపరింటెండెంట్లను, అసిస్టెంట్, లోయర్ డివిజన్ గుమాస్తాలను, టైపిస్టుగ్రాఫర్లను తీసుకోవలసివుంటుంది వీరికి కూడా పనిచేస్తున్నవారిలో ఎందరో ఆంధ్రులయినా ఆంధ్రులు ఎందరో దొరుకుతారు ప్రతి రాష్ట్రి శాఖకు జిల్లాలలో ఉపశాఖలున్నాయి వానిలో ఎందరో తెలుగువారు పనిచేస్తున్నారు వారికి అనుభవంవుంది అర్హతవుంది వారిని ఆంధ్ర సెక్రటేరియట్‌కు, ఇతర రాష్ట్రి కార్యాలయాలకు తీసుకోవచ్చు

ప ఒకవేళ హైకోర్టు ఉమ్మడిగానే వుండాలని నిర్ణయిస్తే ఆంధ్ర భాగంలో ఆంధ్రులనే ఉద్యోగులుగా నియమించాలి

గ కేంద్ర ప్రభుత్వోద్యోగాలలో జనాభా ప్రాతిపదికపై ఆంధ్రులను నియమించాలి

మరికా మద్రాసు రాష్ట్రంలో ఆంధ్రేతరోద్యోగుల సంఖ్య ఎక్కువగా వుంటే 4-12 84 నాటి 1224 పబ్లిక్ సర్వీసెస్ జి ఓ ప్రకారం వారి విషయము ఆలోచించాలి ఆ రాష్ట్రంలోనే అవసరమైతే ఉద్యోగస్థానాలు పెంచుకొని వారిని నియమించుకోవచ్చును"

సౌరాష్ట్రంలో క్రూర నిర్బంధ విధానం

అసమ్మతిగా 'జైహింద్' పత్రిక హర్తాళ్

రాజకోట, జనవరి 25

జనవరి 26 న నేడిన రాజకోటలో ప్రజల సభపై పోలీసులు క్రూరంగా లాఠీచార్జీ చేయడంపట్ల తన అసమ్మతిగా, రేపు రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో తమ పత్రిక వెలువడదని సౌరాష్ట్రంలోని "జైహింద్" అనే గుజరాతీ దిన పత్రిక ప్రకటించింది.

ఈ నేడే "జైహిం ద్" పత్రిక తన ప్రభుపుటలో సంపాదకీయాన్ని ప్రచురించుతూ "లాఠీ చార్జీలు, పోలీసు కాల్పుల మధ్య రిపబ్లిక్ ఉత్సవాలు జరుపుమని ప్రజలను కోరడం ప్రజాస్వామ్యాన్ని హేళనచేయడమే కాగలదని" పుష్ట పరచింది

నళినీరంజన్ సర్కార్ మరణం

కలకత్తా, జనవరి 25

శ్రీ నళినీరంజన్ సర్కార్ ఈ నేడు పాంతంలో మరణించారు.

నళినీరంజన్ సర్కార్ పైప్రాంత కార్యనిర్వాహక వర్గంలో ఆర్థికమంత్రిగాను, పశ్చిమ బెంగాల్ ఆర్థిక మంత్రిగాను పనిచేశారు

విశాలాంధ్ర ఏధికి ప్రథమ కానుక

వెయ్యిన్నూట పదహార్లు విరాళం

గుంటూరు, జనవరి 25

గుంటూరు జిల్లా, నంబూరు వాస్తవ్యులు శ్రీ జొన్నల అంజిరెడ్డిగారు విశాలాంధ్ర ఏధికి వెయ్యి నూటపదహార్లు ఇస్తూ, ఈ క్రింది సందేశం పంపారు

"పీడిత ప్రజానీకానికి అవిరామంగా కృషిచేస్తూ ఉన్న 'విశాలాంధ్ర' దిన పత్రికకు నేను రు 1116/- కానుకగా ఇస్తున్నాను"

'దేశసేవకు మీజీవితాల సంకితం చేయండి'

రాష్ట్రపతి రిపబ్లిక్ దినోత్సవ సందేశం

న్యూఢిల్లీ, జనవరి 25

దేశసేవకూ, విశ్వమానవ కళ్యాణానికి తమ జీవితాలను తిరిగి అంకితంచేస్తూ ప్రతిజ్ఞ తీసుకోవలసిందిగా ఈనేళ రాత్రి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో రేడియోలో ప్రసంగిస్తూ భారతప్రజలను ఉద్బోధించారు.

గతించిన సంవత్సరంలో మనకు తీయ జీవనంలోని అన్ని రంగాల్లో అభివృద్ధిపొందినదని రాష్ట్రపతి తన ప్రసంగంలో పేర్కొన్నారు దేశ విభజనలో అరంభమైన యుగాన్ని మరిచిపోని జాతీయ ప్రభన్నిర్మాణం, జాతీయ ప్రభుత్వ జీవన యుగంలో యిక ప్రవేశించామని చెప్పవచ్చు నన్నారు.

అయనింకా యిలాఅన్నారు:

మన తలదిమ్మెత్తుకు పంచవర్ష ప్రణాళిక చిన్నాం ఇది మన దేశంలోని సమాజ సంపదలను, మానవ సంపత్తిని మన ప్రజల సౌభాగ్యానికి వినియోగించి, వారి ఆర్థిక యిబ్బందులను తొలగించేందుకు చేస్తున్న మహాప్రయత్నం

మన ఆశయాల సాధనలో మనం కలసి పనిచేసే విధానంపై మన భవితవ్యమంతా ఆధారపడిఉంది ఈ నిలుపుకు మనం అందుకోవాలి భారతదేశ సేవకూ, విశ్వమానవ కళ్యాణానికి మనం తిరిగి మన జీవితాలను అంకితంచేస్తూ ప్రతిజ్ఞ తీసుకోవాలి అప్పుడే మన జీవితాలు ధన్యమై మన మహా యత్నం సఫలమవుతుంది

(మిగతా 4 వ పేజీలో)

గుడివాడ విద్యార్థుల సమ్మె విరమణ

డిప్యూటీ కలెక్టరు జోక్యం ఫలితంగా

గుడివాడ జనవరి 26

గత నాలుగు రోజులుగా జరుగుతూన్న గుడివాడ కాలేజీ విద్యార్థుల సమ్మె 24వ నేడీ సాయంత్రం గుడివాడ డిప్యూటీ కలెక్టరుగారి జోక్యం ఫలితంగా కాస్కాలిశంగా విరమణ జరిగింది.

ఎట్టి మరకులు లేకుండా యూనియన్ ప్రెసిడెంటును కాలేజీలో చేర్చుకోవడం, డిటెయిన్ చేయబడిన విద్యార్థులకు తిరిగి క్రమనల్‌గా పరీక్షలు పెట్టి అందరిని పరీక్షకు సంపుటకు అంగీకరించడం అనే ఈ మరకులకు ప్రిన్సిపాల్ గారు అంగీకరించిన మీదట నిరసన క్రమము పాగిస్తున్న విద్యార్థులు తమ క్రమాన్ని విరమించారు

పై మరకులలో మొదటి అంశం కాలేజీ అధికారులు అమలు జరుపకపోయిన పక్షంలో విద్యార్థులు వారి కోర్కెల సాధనకు సమ్మెకు సిద్ధంగా వున్నారని తెలుస్తున్నది విద్యార్థుల గాఢమైన ఐక్యతవల్ల తమ కోర్కెలు తీరుకాయనే విశ్వాసం విద్యార్థులలో ఏర్పడ్డది.

రాయలసీమకు జస్టిస్ వాంచూ ఆగమనం

తిరుపతిలో వివేదికల సమర్పణ

తిరుపతి, జనవరి 25

నేటి మధ్యాహ్నం నెల్లూరునుంచి జస్టిస్ వాంచూ కారులో ఇక్కడికి వచ్చినప్పుడు అయనకు ఘన స్వాగతం ఇవ్వబడింది

తిరుపతి పౌరసంఘాన వాంచూకు మెమొరాండం ఇస్తూ తిరుపతిని ఆంధ్ర రాజధానిగా చేయాలని, మద్రాసును ఫెడరేషనమినహా రాష్ట్రి చేయాలని సూచించారు చిత్తూరుజిల్లాను పూర్తిగా ఆంధ్రరాష్ట్రంలో కలపాలన్నారు తిరుపతిపౌరుల పేరిట వాంచూకు సమర్పించబడిన మెమొరాండంలో కాస్తా విశాల ఆంధ్ర రాజధాని తిరుపతిలో ఏర్పాటు చేయాలన్నారు. తిరుపతి మ్యూనిసిపల్ కౌన్సిల్ మెమొరాండంలోనూ తిరుపతిని రాజధాని చేయాలని సూచించారు కార్ అసోసియేషన్ వారుకూడా సైతిధమైన మెమొరాండం సమర్పించారు

చిత్తూరు జిల్లా బోర్డువారు ఒక మెమొరాండం సమర్పిస్తూ, మద్రాసు ఆంధ్రులకు తమకులకు ఉమ్మడి రాజధాని కావాలని, అది సాధ్యంకాకపోతే తిరుపతిలో నెలకొల్పాలని కోరారు తిరుపతి జేఏసీయం సాయంత్రం తిరుపతిలో విశ్వవిద్యాలయము నెలకొల్పాలన్నారుకూడా

పేట "మద్రాసే రాజధాని" అని జేసిన నినాదాలు "విజయవాడే నినాదాల కర్రలతో వినబడకపోలేదు ఆయన కే ఎక్ కాలువను రోడ్డుగా ఆర్ యస్ యస్ వారు ఎలాగో తగాదా రెచ్చగొట్టాలని ప్రయత్నిస్తూ వచ్చారు ఈనేళ స్టేషనులో కొద్దిగా ఘర్షణ జరిగింది.

ఈ ఉదయం వాంచూ దర్గామిట్టలో ఖాదీ ప్రకాశాలను, సి ఏ యం హైస్కూలును, ప్రభుత్వ భవనాలను, పరిశ్రమలను చూశారు. ఈ సందర్భంలో కమ్యూనిస్టుపార్టీ పెద్ద ప్రదర్శనం ఏర్పాటు చేసింది 36 వదరకు అడుగులు విశాలాంధ్ర నినాదాలు పట్టాన్ని వారు ప్రదర్శించారు పార్లమెంటు సభ్యుడు జాజాదాసు, శాసన సభ్యులు బ్రహ్మారెడ్డి కంకరయ్య, యల్లమందా రెడ్డిగార్లు, పసుమాన రామకోటయ్య అనంతరాయుడుగార్లు ఈ ప్రదర్శనానికి నాయకత్వం వహించారు

భవనాల సందర్శన

ఉదయం 10 గంటల నుండి, 12 గంటలకు వరకు వాంచూకు మెమొరాండములు సమర్పించబడినవి కాంగ్రెసు, ప్రజాపరిషత్తు, కమ్యూనిస్టు పార్టీ జిల్లా రైతు సంఘం, కళ్యాణపాడు కూలీసంఘం, మైకా కార్మికులు యూనియన్, గీత పనివారిసంఘం, ఎలిమెంటరీ స్కూలు టీచర్లసంఘం, వాంచూకు మెమొరాండంలు సమర్పించారు కాసనసభ్యులు జి వి కొండయ్య, ఖండవల్లి కృష్ణారావు, కదిరిలక్ష్మీనారాయణ మెమొరాండములు ఇచ్చారు దాన యూత్ లీగ్ తరపున శ్రీ అనంతరామయ్య మెమొరాండం అందజేశారు

జాజాదాసు, కమ్యూనిస్టు శాసన సభ్యులు వాంచూకు మెమొరాండం ఇస్తూ, గ్రామీణ ప్రజల అభిప్రాయాలను అనుసరించి తెలుసుకోవాలని, ఎన్నికైన శాసనసభ్యులద్వారా ఆ అభిప్రాయాలను సేకరించవచ్చునని తెలిపారు వెంకటగిరి రాజాగారి భవనాలనుకూడా చూచినట్లు వాంచూకు నిర్దేశించారు పోలీసుశాఖలో నెల్లూరులో జరగనున్న 4 గురు కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని కూడా కోరారు.

కలెక్టరు ఆఫీసులో ఇంటర్వ్యూలు జరిగేటప్పుడు ఆఫీసు ఆవరణలో కేలకొలదిజనం చేరారు యువజన సంఘం వారికి, ఆర్ యస్ యస్ వారికి సంఘర్షణ జరగగా, కొంతమంది యువ

(మిగతా 4 వ పేజీలో)

సబ్ మేజిస్ట్రేటు పదవుల్లో రెవిన్యూ ఉద్యోగులు

ప్రభుత్వానికి విచారణకమిటీ సిఫార్సు

మద్రాసు, జ. న 25

న్యాయ, కార్యనిర్వాహక శాఖల విభజన స్కీమును వెంటనే నిష్పక్షపరచాలంటే, రెవిన్యూ శాఖలోని ఉద్యోగులను సబ్ మేజిస్ట్రేట్లుగా రిక్రూట్ చేసే విషయం ఆలోచించాలని, అవసరమైనప్పుడు అలా టిబానికి లీగల్ అర్హతలు లేకపోయినా పట్టించుకోరాదని విభజన స్కీము విచారణ కమిటీ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో పేర్కొనబడింది.

ఈ విభజన స్కీము ఎంతవరకు ఉపయోగకరం అనే విషయాన్ని పరిశీలించే నిమిత్తం గత జనవరిలో ప్రభుత్వ ఒక కమిటీని నియమించి ది మద్రాసు హైకోర్టు జడ్జి శ్రీ వి రాజగోపాలన్, రెవిన్యూబోర్డు సభ్యుడు డబ్ల్యు ఆర్ యస్ సత్యనారాయణగార్లు ఈ కమిటీ సభ్యులు పబ్లిక్ శాఖ అసిస్టెంట్ సెక్రటరీ శ్రీ యస్ కాళ్ళకృష్ణయ్యర్ ఈ కమిటీ కార్యదర్శి.

వీరు ఇప్పుడు ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో క్రిందివిధంగా పేర్కొన్నట్టు తెలుస్తున్నది

"న్యాయ, కార్యనిర్వాహక శాఖల విభజనవల్ల ఏర్పడిన కొత్త మేజిస్ట్రేటులు ప్రభుత్వం వారియందు వుంచిన విశ్వాసాన్ని సార్థకం చేశారు రాష్ట్రంలో "శాంతి భద్రతల రక్షణ"లకు ఈ విభజనవల్ల ఏ విధంగానూ భంగం కలుగలేదు కొత్త క్రిమినల్ కోర్టులు ఏర్పడటం వలన, రెవిన్యూశాఖ ప్రతిష్టకు నష్టం రాలేదు అయితే రెవిన్యూశాఖ ఉద్యోగుల పని తగ్గనూలేదు వారికి తగిన పని యివ్వవలసింది

సబార్డినేట్ మేజిస్ట్రేట్‌ల పని మొత్తంమీద బాగున్నది అడిషనల్ ఫస్టు క్లాస్ మేజిస్ట్రేటుల పని "అంత బాగాలేదు" జ్యూడిషియల్ మేజిస్ట్రేటుల పని అసంతృప్తికరంగా వున్నది కొత్త మేజిస్ట్రేటులకు సలహాలు, అవసరం అవసరం మీటింగులు, రిపోర్టులు పోలీసుల సహకారంతోనూ ఈ విభజన త్వరలోనే పూర్తిగా జయప్రదమై తీరుతుంది

సబార్డినేట్ మేజిస్ట్రేటులు పనిచేసే కంట్రోలు, పర్యవేక్షణ అవసరం విభజనవల్ల అవుటికిపోకుండా ఏర్పడే సమస్యల పరిష్కారానికి ఒక హైకోర్టు జడ్జి ఒక రెవిన్యూబోర్డు సభ్యుడితో మాడిన స్థానాలసంఘాన్ని నియమించాలి

పోటీపరీక్షలద్వారా సబ్ మేజిస్ట్రేటులను రిక్రూట్ చేయాలి అయితే విభజన స్కీము మనం వెంటనే నిష్పక్షపాతం చేయాలంటే, సబ్ మేజిస్ట్రేటులు ఉద్యోగాలపై రెవిన్యూ శాఖ ఉద్యోగులు హక్కులను కూడా పరిశీలించాలి అవసరమైనట్లు వారికి లీగల్ అర్హతలు లేకపోయినా తీసుకోవచ్చు

సంవత్సరానికి 750 కేసులకంటే తక్కువవుండే చెంచి కోర్టులను ఎత్తివేయాలి గౌరవ మేజిస్ట్రేటులకోర్టులు వుండడమూ, ఎత్తివేయడమూ అనే విషయాన్ని సమగ్రంగా పరిశీలించాలి"

ఈ రిపోర్టును ప్రభుత్వం ఆయా శాఖల అధినేతలకు, హైకోర్టు జడ్జీలకు అందజేసింది. ప్రభుత్వం ఈ రిపోర్టును పరిశీలించి అవసరమైన చర్యలను తీసుకుంటుంది

మరొక సోవియట్ ప్రముఖుని హత్య

లండన్, జనవరి 25

మాస్కోలో ఇటీవల బహుకటడిన సామ్రాజ్య జాతి గూఢచారులయిన డాక్టరు జాతకులు జదనోవ్, షెర్బకోవ్‌లనే గాకుండా, జాతికి తలిచెవ్‌ని కూడా పొట్టబెట్టుకున్నారన్న విషయం ఇప్పుడు వెల్లడి అయిందని ప్రవ్దా ప్రకటించింది ఈ ప్రకటనను మాస్కో రేడియో ప్రసారం చేసింది.

'విశాలాంధ్ర' పత్రికకు సేను రు 1116/- కానుకగా ఇస్తున్నాను

కైబరుకనుమ, అఫ్ఘన్ సరిహద్దుల తనిఖీ

పాకిస్తాన్‌లో అడ్మిరల్ రైట్ సంచార కార్యక్రమం

కరాచీ, జనవరి 25

అమెరికన్ నౌకాధిపతి రైట్ కరాచీ వచ్చినప్పుడు, కైబరు కనుమ ప్రాంతాన్ని తదితర సైనిక స్థావరాలను పరీక్షిస్తాడు అఫ్ఘనిస్థాన్, పాకిస్తాన్ సరిహద్దులను సైతం తనిఖీ చేస్తాడు

అడ్మిరల్ రైట్ సోమవారం సాయంత్రం కరాచీ చేరుకుంటాడు మంగళవారం అంతా కరాచీలోనే గడిపి, బుధవారంనాడు పెషావర్ వెళ్ళుకున్నాడు అక్కడి స్థానిక పాకిస్తాన్ సేనాధిపతితో కలిసి కైబరుకనుమను చూస్తాడు మరునాడు రావల్పిండిలోని పాకిస్తాన్, సైనిక కేంద్ర కార్యాలయాలను చూస్తాడు శుక్రవారం తిరిగి కరాచీవచ్చి మరునాడు విమానంలో ఢిల్లీకి వెళ్ళుతాడు

పాకిస్తాన్‌లో తనకున్న మంగళవారం నుండి శుక్రవారం వరకు పాకిస్తాన్ రక్షణకార్యదర్శి మిర్జా అయిదు రోజులుంటాడు అడ్మిరల్ రైట్ అతిముఖ్యమైన పాకిస్తాన్ సైనికాధికారులతో అతిముఖ్యమైన సైనికచర్చలు జరుపుతాడు

పాకిస్తాన్‌కు అమెరికన్ సేనానులు రావటం ఇది కొత్తకాదు తరచువస్తూనే ఉన్నారు. గత సంవత్సరం ప్రారంభంలో ప్రస్తుతం పసిఫిక్ రంగంలో అమెరికన్ సేనానియైన ఆడ్మిరల్ రాడ్‌ఫర్డు వచ్చివెళ్ళారు ఆకర్యాతనే ఆకాలోజన్‌బర్గు అనే మరొక అమెరికా సైనికాధికారి వచ్చింది వీరందరూ కైబరుకనుమను, అఫ్ఘనిస్తాన్ సరిహద్దులను చూచివచ్చారు

ఈ విధంగా విదేశీయులకు, పాకిస్తాన్ రక్షణస్థావరాలకు విప్పుల విడిగా చూపి చటం దేశద్రవ్యతకు పట్టుకుని గత పాకిస్తాన్ పార్లమెంటు సమావేశంలో ఒక సభ్యుడు తీర్మానంకూడా ప్రవేశపెట్టాడు కాని సభాధ్యక్షుడు ఆ తీర్మానాన్ని త్రోసివేశాడు

నగారా తొలిసంచిక వెలువడింది

1 చావలేదు, చావలేదు ఆంధ్రుల మహోజ్వల చరిత్ర
2 ఆంధ్రప్రజలు కలలుగన్న విశ్వకళాపరిషత్తు
3 మలయా నాటిక
4 తెలుసుకోదగిన విషయాలు — ఇంకా ఎన్నో

విడి ప్రతి రు 0-6-0 లు

సంవత్సర చందా 9-0-0 6 మాసాలకు 4-8-0

డిపాజిట్లు కిట్టుకలు ఏజంట్లు కావలెను

నగారా
బ్రాడీపేట గుంటూరు

భావప్రకటనా స్వాతంత్ర్యం మన జన్మహక్కు. దానికి రాజ్యాంగం సంపూర్ణంగా అభయమిచ్చే వరకు విశ్రమించము

విశాలాంధ్ర

27-1-53 మంగళవారం

రాష్ట్రపతి ప్రసంగం

భారత రిపబ్లిక్ మూడవ వార్షికోత్సవసందర్భంలో రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ చేసిన ప్రసంగమంతా కా మింతవరకు సాధించిన "ఘన విజయాల" జాబితాతో నిండివుంది

కాంగ్రెసు నాయకులు ప్రతిరోజూ ఊరి సలపకుండా తమ "ఘనత"నుగురించి వల్లించుకొనే స్తోత్రపాఠాల సారాంశమే యీ ప్రసంగం

స్వదేశ సంస్థానాలను రద్దు చేయడం ద్వారా రాజకీయ ఐక్యత సిద్ధించిందట ప్రజలందరికీ సమాన హక్కులు ప్రసాదించే రాజ్యాంగ చట్టం తయారయిందట మొట్ట మొదటిసారిగా జరిగిన వయోజన ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా తమ అభ్యర్థుల్ని ఎన్నుకున్నారట జమీందారీలను రద్దుచేయడం ద్వారా బ్రహ్మాండమైన "వ్యవసాయ విప్లవం" జరిగిందట రవాణా మార్గాలలో అభివృద్ధి పారిశ్రామిక వస్తూత్పత్తిలో పెంపుదల, కంట్రోళ్ళ రద్దు కాందిశీకులకు సహాయం, పంచవర్ష ప్రణాళిక, ప్రపంచ శాంతికి కృషి – ఒక టేమిటి అన్నిరంగాలలోనూ "అత్యద్భుతమైన విజయాలు" లభించినట్లు రాష్ట్రపతి తెలియజేశారు

ఈ మూడేండ్ల కాంగ్రెసు పాలనలో కరువువల్ల మరణించిన వారి ప్రసక్తిగాని, సంస్థానాధీశులకూ జమీందార్లకూ చెల్లింపబడిన భరణాల విషయంగాని, భూమిలేని రైతాంగం అనుభవించే బాధల విషయంగాని, ప్రజా సామాన్యం మీద విధింపబడిన కొత్త పన్నుల సంగతిగాని రాష్ట్రపతి ఉపన్యాసంలో ఎక్కడా లేదు

మనదేశం బ్రిటిష్ కామన్వెల్తులో చేరడంవల్ల కలిగిన లాభా లేమిటో, చిత్తరంజన్ రైల్వే ఇంజన్ల కర్మాగారంలో బ్రిటిష్ "నిపుణుల" అజమాయిషీ క్రింద జరిగే మాయ నాటకం, గూర్ఖా రిక్రూట్మెంటు విషయంలో బ్రిటిషు ప్రభుత్వానికి కల్పించబడిన సదుపాయాలు, అనేక పరిశ్రమల్లో బ్రిటిష్ యాజమాన్యం వల్ల మన పారిశ్రామికాభివృద్ధికి కలిగే ఆటంకాలు–మొదలైన విషయాలు కూడా రాష్ట్రపతి ప్రసంగంలో మచ్చుకైనా కనబడవు

అంతర్జాతీయంగా మన దేశం "ఏ కూటమితోనూ సైనిక పిడంబడికలు చేసుకోకుండా దూరంగా ఉంది" అన్నారు రాజేంద్రప్రసాద్ ప్రపంచంలో శాంతి సాధనకు తీవ్రంగా కృషి చేస్తోందన్నారు.

కాని లండన్ కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో ఇండియా పాల్గొననలసిన అవసరమేమి వచ్చింది? మన సైనిక వైమానిక, నౌకా నిపుణులు బ్రిటిష్ నిపుణులతో కలిసి రహస్య చర్చలు జరుపడానికి కారణమేమిటి? కొరియాలో శాంతిసాధనకు సోవియటు యూనియన్ ప్రతిపాదించిన నాలుగు తీర్మానాన్ని వ్యతిరేకించి, అమెరికా వారి కనుకూలమైన తీర్మానాన్ని ప్రతిపాదించడంలో అంతర్యమేమిటి? అమెరికా నుంచి మన రేవుల తనిఖీకి వస్తూన్న వైస్ ఎడ్మిరల్ రైట్ మీద ఆంక్ష విధించకపోవడానికి కారణమేమిటి? పాకిస్తాన్‌ను మధ్యప్రాచ్య కూటమిలో చేర్చుకున్న సామ్రాజ్యవాదులు మనరిపబ్లిక్ రక్షణకు మహాప్రమాదం తెచ్చిపెడుతూంటే భారత ప్రభుత్వం ఎట్టి చర్యతీసుకొన బోతూంది? మొదలైన ప్రశ్నలకు యీ ప్రసంగంలో జవాబులేదు

ఆంధ్రరాష్ట్రంలో బాటుయితర భాషాప్రయుక్త రాష్ట్రాల విభజనను గూర్చికూడా రాజేంద్ర ప్రసాద్ మౌనగానోము పట్టాడు

అందుచేత రాష్ట్రపతి ప్రసంగం భారతప్రజానీకాన్ని ఏ విధంగానూ ఉత్తేజపరచకపోగా, ప్రజలకు తిండి–బట్ట–మన్ని ప్రసాదించగల మరోరిపబ్లిక్ కోసం, బ్రిటిష్ కామన్వెల్తుతో సంబంధాలు తెంచుకొని నిజమైన స్వతంత్ర దేశంగా ఉండే నూతన ప్రజాస్వామ్య రిపబ్లిక్ కోసం కృషి చేయవలసిన అవసరాన్ని మాత్రం గుర్తింప జేస్తోంది

ఆంధ్రరాష్ట్రం- రాజాజీ

శ్రీమాన్ రాజగోపాలాచార్యులుగారు స్వతహాగా భాషారాష్ట్రాలకు బద్ధవిరోధి అందులోనూ ఆంధ్రరాష్ట్ర నిర్మాణం ఆయనకు సుతరాం యిష్టంలేదు

వస్తుతః యిష్టమున్నా, లేకపోయినా రాష్ట్ర విభజనకై మన ఆంధ్రప్రజలు సాగించిన మహోద్యమం వల్లనైతేనేమి శాసనసభల్లోని మీ ఆంధ్రప్రతినిధుల ప్రతిఘటనవల్లనైతేనేమి, పరస్పర అనుమానాలూ, విద్వేషాలూ అధికమై కలిసి కాపురం చేయుటకు యిక కుదరదనుకోడంవల్ల నైతేనేమి – ఇప్పుడు మాత్రం ఆయన ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి వేగిర పడుతున్నారనడం నిస్సందేహం

అందుకనే మొన్న విల్లివాకం సభలో ప్రసంగిస్తూ రాష్ట్ర విభజన మాకు నాలుగు, నెలల్లోనే జరుగుతుందనీ, ఆంధ్ర జిల్లాలకు బడ్జెటు ప్రత్యేకించబడుతోందనీ ఆయన వెల్లడించారు

కలిసి కాపురం చేయడం కష్టమైనప్పుడు, ఆస్తుల పంపకంలో కాస్తో – కూస్తో ఆలస్యమైనా కుండలు వేరుగా పెట్టుకున్నట్టు, బడ్జెటును ప్రత్యేకించడం చాలా మంచిదని

అంతవరకు బాగానే ఉంది గాని, అదేప్రసంగంలో "ఆంధ్రులకు పదిజిల్లాలే ఉన్నా"యంటూ ఆయన అన్నమాట మాత్రం అనుమానాల్ని రేకెత్తిస్తోంది

ద్వంద్వార్థాలు, గూఢార్థాలు గల పదాల్ని ఆచి, తూచి ప్రయోగించడంలో ఆరితేరిన రాజగోపాలాచారిగారు అలా అనడంలో ఏదో కుంభకోణం ఉందని అనుమానం వేయడం సహజం

మద్రాసు ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం అంగీకరించిన జె వి పి రిపోర్టులో 11 జిల్లాల 3 తాలూకాలను నిర్వివాద ప్రాంతాలని నిర్వచించగా రాజగోపాలాచారిగారు పదిజిల్లాలే వనడంలో గల చిదంబర రహస్యమేమిటి?

జె వి పి రిపోర్టును రాజగోపాలాచారిగారు అంగీకరిస్తే అంధ్ర జిల్లాలు పదేనన్న మాట ఎందుకు రావాలి?

ఈ విషయాలపై రాజాజీ విస్పష్టమైన ప్రకటన చేయడం మంచిది లేకపోతే ఇప్పటికే ప్రాంతీయ దురభిమానాలతో చెలరేగుతున్న సాలూ–మాలా లేని పేచీలకు ఆయన కూడా దోహదమిచ్చిన వారౌతారని మా హెచ్చరిక

రైతాంగ సేవలో రాటుతేలిన ఆంధ్రరాష్ట్ర రైతు సంఘం

విరాళాలకై సంఘ నాయకుల అభ్యర్థన

విజయవాడ, జనవరి 28

17 సంవత్సరాలు రైతాంగ సేవలో రాటుతేలి తెలుగు రైతుల పోరుకై పోరాడే ఆంధ్రరాష్ట్ర రైతు సంఘానికి విరాళాలిచ్చి సహాయ పడవలసిందని రాష్ట్ర సంఘ కార్యకర్తలు విజ్ఞప్తి చేస్తున్నారు

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ నాయకులు శ్రీ కడియాల గోపాలరావు (అధ్యక్షులు) శ్రీ కె ఈశ్వరరెడ్డి, శ్రీ బాపిరాజు గోపాలకృష్ణయ్య (ఉపాధ్యక్షులు), శ్రీ కె వి కృష్ణారావు ప్రధాన కార్యదర్శి, శ్రీ ఉద్దరాజు రామం (కోశాధికారి), శ్రీ ఎం. సదాశివన్ శ్రీ కె గోవిందరావు (సహాయ కార్యదర్శులు) దినుక సంయుక్త ప్రకటన చేస్తున్నారు

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘానికి దాదాపు 20 సంవత్సరాల ఉజ్వలచరిత్ర ఉన్నది 12 జిల్లాలలో గ్రామగ్రామాన శాఖోపశాఖలతో లక్షల సభ్యత్వంతోను, సానుభూతిపరులతోను, అభివృద్ధిచెందుతోంది రైతుల నిత్యజీవిత సమస్యలు మొదలుకొని ఆంధ్రజాతి సమస్యల్లో అన్ని ప్రధానసమస్యల పరత్రి రైతులకు ఒక సుస్పష్టమైనమార్గాన్ని చూపించి నాయకత్వం వహిస్తూ ది రాష్ట్ర రైతుసంఘం సామ్రాజ్యవాదుల ఆమో దాలను, కాంగ్రెసు ప్రభుత్వం దోపిడీ దౌర్జన్యాలను నిరోధించగా ఎదుర్కొని ఎన్నో ఘనవిజయాలు సాధించింది రైతుల న్యాయమైన హక్కులకొరకు జరిగిన పోరాటాలలో చివరకు నిలబడి నేలకొరగిన అమర వీరులు అనుమర్రు పూడి సీతారామారావు చింతా సత్యనారాయణదాసు మొదలైన రైతునాయకులు, రైతుబాధలు రైతాంగానికి భర్త్సదా ఆదర్శాన్ని చూపిస్తున్నారు

కాలినడకను దీర్ఘ రైతుయాత్ర

1937 లోనే శ్రీ కొమ్మారెడ్డి సత్యనారాయణ, చలసాని బాబుదేవరావు గార్ల నాయకత్వాన ఇచ్ఛాపురంనుండి మదరాసు వరకు రైతుసంఘం శాసనదత్త దీర్ఘయాత్ర సాగించి జమీందారీ, ఈనాం దారీ విధానాలు రద్దు కావాలనీ, రైతులకే భూమిమీద హక్కు అనే నినాదాలతో మొదటి సారిగా రాష్ట్ర వ్యాపితంగా ఆందోళన సాగించారు. 1944 లో విశాఖ, రాయలసీమలో వచ్చిన తీవ్ర క్షామాన్నుంచి ప్రజలను కాపాడడానికి ధన ధాన్య వస్తు సేకరణ పెద్దయెత్తున జేయగలిగినదు అధికారవర్గాలు వ్యతిరేక కార్యక్రమమునకు, అనగా రైతు సమస్యల పరిష్కారానికి రైతులను ఉత్తేజపరచకలిగినదు మైదాన యూనిగేమన్లు, నీటి పారుదల సమస్యలను ఎలా పరిష్కరించాలో ఒక సుస్పష్టమైన కార్యక్రమం యివ్వడం, అమలుజరపడం జరిగింది.

రైతు - కూలీ ఐక్యతకై కృషి

ఆంధ్రలో రాష్ట్ర వ్యాపితంగా జమీందారులకు ఈనాందారులకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలకు నడుంకట్టి ప్రధాన పాత్రను నిర్వహించింది భూస్వాములు రైతులకు వ్యతిరేకంగా వ్యవసాయ కూలీలను రెచ్చగొట్టి ఎత్తుగడలను భగ్నంచేసి రైతు కూలీ ఐక్యతకు బలమయిన పునాది నిర్మించింది బెంగాలులో ప్రజలకు తీవ్రమైన క్షామానికి బలియైనపుడు మన రాష్ట్ర రైతు సంఘం వివిధ రూపాలతో వారికి సాయపడి బెంగాల్ ప్రజలకు మన రైతులకు మధ్య సౌహార్ద భావాన్ని నెలకొల్పి మానవ సాంఘికదాయాలకు నిర్మించింది. అఖిల భారత రైతు మహాసభను మన ఆంధ్రదేశానికి ఆహ్వానించి జయప్రదంగా నిర్వహించారు.

స్వాతంత్ర్యోద్యమానికి ఆంధ్ర రైతుల అండ

బ్రిటిషు సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర్య ఉద్యమాలకు, యుద్ధకర అభ్యుదయ ప్రజా ఉద్యమాలకూ ప్రతి దశలోను రాష్ట్ర రైతు సంఘం చేదోడు వాదోడుగా వుంటూ వచ్చింది కాంగ్రెసు మంత్రివర్గాలు జమీందారులతో, దొంగ వ్యాపారస్తులతో కుమ్మక్కయి రైతులను పీడించినప్పుడు ఘాటైన నిర్బంధవిధానాన్ని ప్రతిఘటిస్తూ, రైతులను సంఘటితపర్చింది ఆంధ్రలో రైతాంగం గత ఎన్నికలలో కాంగ్రెసుకు, రైతుసంఘం విచ్ఛిన్నకర బుద్ధి చెప్పి అధికభాగం రైతు శ్రేయోభిలాషులనే ఎన్నుకున్నారు

రాష్ట్ర సాధనకై ఆందోళన

ఆంధ్రరాష్ట్ర సాధనకై జరుగుతున్న ఆందోళనలో ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం ఆదర్శ కృషిగా నిలిచింది గత మూడు సంవత్సరాలనుండి రాయలసీమను ఆవరించిన ఘోర క్షామాన్ని తోలగించడానికి పెద్దయెత్తున ఆందోళన, నిర్మాణ కార్యక్రమం సాగించింది

రాయలసీమకు సహాయం

రాయలసీమ ప్రజల సమస్యను యావత్ భారతదేశ ప్రజల దృష్టికి తెచ్చి ప్రభుత్వ వివిధ రాజకీయ పక్షాలకర్తవ్యాలను గుర్తింప జేయడమేగాక ప్రపంచ ప్రజల దృష్టికి కూడా తెచ్చి, అంతర్జాతీయ సమస్యగా చేయగలిగినదు చైనా, రష్యా ప్రజానీకం పెద్దయెత్తున రాయలసీమ ప్రజానీకానికి సహాయపడేటం జరిగింది ఆంధ్రదేశంలోని అన్ని పార్టీల వర్గాలలో కూడిన బిక్షా నివారణ కమిటీని ఏర్పర్చడానికి ఆంధ్ర రాష్ట్ర రైతుసంఘం కృషి చేసింది మిగిలిన జిల్లాలనుండి ధన ధాన్య రూపంలో విరాళాలను విరివిగా వసూలుచేసి రాయలసీమకు అందించి అనుకోగలిగాం

నందికొండ ప్రాజెక్టు

ఈసంవత్సర కాలంలో మన రైతు సంఘం పాల్గొంచిన ఘనవిజయాలలో ప్రాజెక్టుల సమస్య అతిప్రధానమైనది కృష్ణా నదీజలాలను ఆంధ్ర ప్రజలకు సక్రమంగా అందచేయకుండా దక్షిణానికి తరలించుకుపోవడానికి మద్రాసు ప్రభుత్వం కృష్ణా పెన్నాల ప్రాజెక్టును తలపెట్టింది దీనివలన ఆంధ్రప్రజలకు శాశ్వతంగా తీరనిహాని కలుగుతుంది యీ ప్రమాదాన్ని తప్పించడానికి ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం నందికొండ సిద్ధేశ్వరం, గండికోట, పులిచింతల కట్టి నట్లయితే కృష్ణానదీ జలాలు నష్టపోయి కడుతాయని హెచ్చరిక చేసింది మొత్తం ఆంధ్రులంతా ఏకంగా నిలబడి పోరాడాలని పిలుపునిచ్చింది ఆంధ్ర జాతిఅంతా మేల్కొని కృష్ణా పెన్నా రుణ ఎదిరించి పోరాడి, ఆంధ్రుల అభిమతానికి అనుకూలంగా ఫజల్ అలీ కమిటీ రిపోర్టును ప్రకటింప చేయగలిగారు

వ్యవసాయ సమస్యలలో సహాయం

గ్రామాధికారుల జీతాలు, పైఅధికారుల లంచగొండి విధానము, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా రైతుసంఘాలు నిరంతరం కృషి చేస్తున్నవి నీటి పారుదల, కూలీల సమస్య మునుగునీటి సమస్య, రైతులకు వ్యవసాయాని కవసరమైన పనిముట్లు, ఎరువులు, మొదలగు అవసరాలకు రైతాంగం రైతుసంఘాల పైపు చూడడం మామూలైనది. అటవీసమస్య చెరకు సమస్యలలో ఆదర్శ కృషి జరిగిందని చెప్పాలి

దున్నేవానికి భూమి

కాని రైతాంగమం దెదుర్కొన్న ప్రధానసమస్య భూ సమస్య దీనికి పరిష్కారం కాలేదు "దున్నేవానికే భూమిపై హక్కు" అనే నినాదం ఆచరణలో కి రావలసివుంది భారతదేశంలో భూ సమస్య పరిష్కారము కానిదే ఏ ఒక్క సమస్యా పరిష్కారం కాదు అనగా ఆహారసమస్య నిరుద్యోగసమస్య, పరిశ్రమల అభివృద్ధి ప్రజల జీవిత స్థాయి మొదలగు సమస్యలు పరిష్కారం కావు

కేవల పరిశ్రమలన్నీ బ్రిటిష్ సామ్రాజ్యవాదుల క్రిందనే వున్నాయి కాబట్టి నవ్యాంధ్రరాష్ట్రనిర్మాణం, పరిపాలనా స్వాధీన రైతాంగానికి అనుకూలంగా రూపొందించడానికి ఎంతో కృషి సల్పాలి ఇలా కార్యక్రమాలన్నీ రైతులంతా తమ తమ రైతుసంఘాలలో చేరి ఆర్థికంగా బలపరచినవారే జయప్రదముగా కొనసాగించడానికి అవకాశం కలుగుతుంది.

ఆర్థిక సహాయం అవసరం

ప్రధానంగా యీనాడు రాష్ట్ర రైతుసంఘాన్ని ఎదుర్కొన్న సమస్య ఆర్థిక సమస్య, రైతాంగములో ఎంతో ప్రచారము, ఆందోళన సాగించాలంటే ఆర్థిక సహాయముండాలిగదా రైతాంగ సమస్యలై, కరపత్రాలు, పుస్తకాలు, అఫీసుల నిర్వహణ, ఆదర్శమైన కార్యకార్యకర్తల పోషణకు ఎంతో ధనం అవసరమని చేసే చెప్పవలసినదేమీ లేదు

కాబట్టి రైతులు, రైతు శ్రేయోభిలాషులు సంపూర్ణ సహకారం ఉన్నవారే, రైతు సంఘాలు తమపైనున్న భాధ్యతలను నిర్వహించగలుగుతాయి అందువల్ల ఆంధ్ర దేశములోనున్న ఉదార రైతు మహాజనులను, రైతుఉద్యమ శ్రేయోభిలాషులను వినమ్రత వినుతించి ఆర్థిక సహాయం సరాసరి మా ఆఫీసులకుగాని లేక కార్యకర్తల ద్వారాగాని పంపమని విజ్ఞప్తి చేస్తున్నాము"

గత పదవత్సరం నుండి రాష్ట్రరైతు సంఘం ఆంధ్ర రైతాంగం యొక్క ఆర్థిక, రాజకీయ సాంఘిక అభివృద్ధికి ఆదర్శవంతంగా కృషి చేసినట్లు గతచరిత్ర ఋజువు చేసింది అందుచేత ఈ సంస్థను మీ సంస్థగా భావించి, మా పిలుపును అందుకుంటారని ఆశిస్తాం

రైతుసంఘ కార్యకర్తలు గ్రామగ్రామానికి వెళ్ళి ధన్య ధాన్య వస్తు రూపాలలో విరివిగా విరాళాలు సేకరించడానికి విజ్ఞప్తి చేస్తున్నాం.

మీ విరాళాలను యీ దినుక అడ్రసుకు పంపగోర్తున్నాం

[కె వి కృష్ణారావు, ప్రధానకార్యదర్శి, రాష్ట్ర రైతుసంఘం

విజయవాడ, 2]

మధ్యఆఫ్రికన్ ఫెడరేషన్ నిర్మాణానికి బ్రిటిషు కుయత్నం

బ్రిటిషు కమ్యూనిస్టు పార్టీ తీవ్ర ఖండన

లండన్, జనవరి 26

ఆఫ్రికన్ ప్రజల జాతీయ వాంఛలను తిరస్కరించి, మధ్య ఆఫ్రికన్ ఫెడరేషను నిర్మాణానికై బ్రిటిషు సామ్రాజ్యవాదులు చేస్తున్న ప్రయత్నాలను బ్రిటిషు కమ్యూనిస్టుపార్టీ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించింది

న్యాసాలాండు, ఉత్తర, దక్షిణ రొడేషియా అను మూడు దేశాలను కలిపి ఒక ఫెడరేషనుగా ఏర్పరచవలెనని బ్రిటిషు ప్రయత్నిస్తూంది తటస్థ్యను, ఆఫ్రికన్ నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు ఈ విషయమై మధ్య లండన్‌లో సమావేశం జరిగిన విషయం పాఠకులకు విదితమే

బ్రిటిషు కమ్యూనిస్టుపార్టీ రాజకీయ కమిటీ విడుదల చేసిన ప్రకటనలో ఇలా ఉంది

"ఫెడరేషను నిర్మాణానికి వ్యతిరేకంగా ఆఫ్రికను నాయకులు చేస్తున్న ఆందోళనను మా పార్టీ పూర్తిగా బలపరుస్తున్నది ఆఫ్రికను ప్రజలు సంపూర్ణ స్వాతంత్ర్యం పొందాలి తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకోగల హక్కు సంపాదించాలి అప్పుడుమాత్రమే తమంతట తాము స్వేచ్ఛగా పరస్పర సంబంధాలను నిర్ణయించుకుంటారు పరాయి సామ్రాజ్యవాదులు బలవంతంగా ఫెడరేషను స్థాపించడానికి ప్రయత్నించడం కేవలం దారుణం"అని ప్రకటన వివరించింది

జపాను ప్రజలను బుజ్జగించేందుకు యోషిదా ప్రయత్నం

టోకియో, జనవరి 25

జపాను లిబరల్ పార్టీ కన్వెన్షన్ ఈ నెల జరిగింది ఇది ప్రస్తుత ప్రధాన మంత్రి యోషిదాపార్టీ ఈ పార్టీ కన్వెన్షన్‌లో ప్రసంగిస్తూ, జపానులో నేడు పునరాయుధ ధారణకన్నా ఆర్థిక పునర్నిర్మాణానికే ప్రధాన్యత ఇవ్వాలని యోషిదా అన్నాడు తన పార్టీ సభ్యులందరికీ ఐకమత్యం కోసమూ, రాజకీయ సుస్థిరతకోసం కృషి చేయుచున్నాడు అమెరికా ఆక్రమణ అధికారులకు అనులంజరిపిన చర్యల్లో ఆశిద్దాం

నూతనాంధ్రరాష్ట్రంలో ప్రభుత్వోద్యోగాల విషయంలో ఆంధ్రులకు మొదటిప్రాధాన్యత యివ్వాలని మనం కోరతాం యిది సంకుచితమైన దేమీ గాదు కొంతమంది సోదరులు మనం ము దు భారతీయులం, తర్వాతనే ఆంధ్రులం అంటున్నారు మనం అసలు ముందు మానుషులం, తర్వాత భారతీయులం, ఆ తర్వాతనే ఆంధ్రులం అని కోరను అంటున్నారు! అందేత స్వల్ప సాధనలతో మన కోర్కెలు నీళ్ళుకార్చ దిశే మనం సహించమని చాటి చెప్పాలి" అని శ్రీ రాజేశ్వరిగారు ప్రకటించారు

తీర్మానాలు

అనంతరం మరికొంతమంది ప్రసంగించిన తర్వాత మహాసభలో ఈ క్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదింపబడ్డాయి

1. ఆంధ్ర రాష్ట్రపాలనకు ఆత్మార్పణం గావించిన శ్రీ పొట్టి శ్రీరాములుగారికి మహాసభ జోహారులర్పించింది ఆంధ్ర రాష్ట్రనిర్మాణానికి నిర్ణయించిన ప్రధాని నెహ్రూప్రకటనకు మహాసభ తన హర్షాన్ని మోదాలు ప్రకటించింది.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు మూడూ కేంద్ర ప్రభుత్వ తీకాలస్కేళ్ళకు అమలు జరపాలని కోరుతూ చేసిన తీర్మానంలో ఈ క్రింది కోర్కెలు పొందుపరచ బడ్డాయి

1 రాష్ట్రోద్యోగులకు కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా జీతాలుండాలి. యస్ జి ఓ కనీస వేతనం రు 100 అంటేలా జీకాల స్కేళ్ళు సవరించాలి అది ప్రస్తుతం సాధ్యంగానిచో, యస్ జి వోకు మూడునెలల జీతము ఉగాదికి ప్రభుత్వము మంజూరుచేయాలి

2 కరువుభత్యం పెంచి అందులో ఒకభాగం ప్రాథమికవేతనంతో మిళితం చేయాలి

3 ఇంటిఅద్దె అలవెన్సు అధికం చేయాలి

4. 1938 యం. యల్ రూల్సును రద్దుచేయాలి లేదా ప్రభుత్వోద్యోగులందరికీ వర్తింపేలా సవరించాలి.

(5) ప్రొబేషన్ కాలం ఒక సంవత్సరానికి తగ్గించాలి

(6) 'పర్సనల్ ఫైల్స్ (ప్రవర్తనను గురించి)ను రద్దుచేయాలి లేదా ఉచిత రీతిని సవరించాలి

(7) యస్ జి ఓ ల పిల్లలకు కాలేజీ వరకు విద్యా సౌకర్యాలు, యండ్ల వద్దనే వైద్య సౌకర్యం అభింప చేయాలి

వివిధ ప్రభుత్వశాఖలు, మొదలయిన వాటిలో యస్ జి ఓ లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గుర్తించి కూడా తీర్మానించారు

కార్యవర్గం

నూతన సంవత్సరానికి యీ క్రింది వారితో కేంద్ర కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు

అధ్యక్షులు శ్రీ కె రామశాస్త్రి బి ఏ బి యిడి, ఎస్ సి డబ్లు టి అధ్యక్షులు శ్రీ జె వి రాజారావు బి ఏ, ఉపాధ్యక్షులు శ్రీ యస్ యస్ వి మూర్తిప్రకాశరావు, బి ఏ బి యల్, కార్యదర్శి శ్రీ యం రాము, కోశాధికారి శ్రీ యస్ బాలకృష్ణమూర్తి మరి 7 గురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు.

యన్.జి.వోల గురించిన రహస్య నివేదికల తంతు

(౦౦)

ప్రజా ప్రభుత్వకాలంలో హాస్యాస్పదమని యన్.జి.వో మహాసభ అధ్యక్షుని విమర్శ

నీలగిరి, జనవరి 25

ప్రజాప్రభుత్వపాలన అని చెప్పబడే ఈరోజుల్లో కూడా యన్ జి వోలపై పైఉద్యోగులు రహస్యనివేదికలు తయారు చేసి అర్హత హాస్యాస్పదమని నే శీర్షికన జరిగిన ఆంధ్ర నాన్ గెజిటెడ్ ఆఫీసర్ల మూడవ మహాసభకు అధ్యక్షత వహించిన శ్రీ కె రామశాస్త్రిగారు ప్రభుత్వ విధానాన్ని విమర్శించారు.

వారు తమ ప్రసంగంలో యిలా అన్నారు

"మనం ఆ నేటి సంకల్పకాలనుండి యీ వార్షిక సమావేశాలు జరుపుకుంటున్నాం అనేక సమావేశాలకు గెజిటెడ్ ఆఫీసర్లు వచ్చి కష్టపడి పని చేయాలని మనకు చెప్తూనేవచ్చారు మనంకూడా యీ పై సమావేశాలలోనే మన కనీస కోర్కెలను నిర్వచిస్తూ వచ్చాం కాని యిప్పటిదాకా జరిగాక మొదట మనం ఏ కోర్కెలయితే కోరామో, ఆ కోర్కెలే యీ నాటికీ తీరకుండా అలాగే వేలుండి పోయాయి

కాని నేటి యీ మన సమావేశానికి ఒక ప్రత్యేకత, విశిష్టత వున్నది అమర జీవి శ్రీ పొట్టి శ్రీరాములుగారి ఆత్మబలిదానం జరిగింది అసువులర్పించి ఆంధ్రజాతి ఆకాంక్షమని చాటిన మహనీయుడాయన ఆయన అపూర్వ త్యాగఫలితంగా ఆంధ్రరాష్ట్ర అవతరణోదయం జరుగబోతోంది ఆయన దివ్యస్మృతి, మనలను ఉన్నతోద్యమాలు నడిపేందుకు శక్తి ప్రసాదిస్తుందనే నా విశ్వాసం

రాష్ట్రావతరణ శుభసమయంలో యింతకాలమయినా ప్రభుత్వంవారికే అవగాహన విషయంలో – ప్రత్యేక తెలంగాణ పరిగణించబడుతున్న నాన్ గెజిటెడ్ ఆఫీసర్ల కర్తవ్యం ఎంతైనాకుంది రేపు రిటర్నిస్ దినోత్సవం దానికి ఒకరోజు ముందు ఈ నాడు మనం వార్షికోత్సవం జరిపి మన కష్టనిష్ఠురాలను ప్రభుత్వానికి చెప్పుకోదలచాం ఇది చేరలబు పరిమితిగాదు ప్రజా ప్రభుత్వం పరిపాలిస్తున్నప్పుడు, ప్రజలు తెలుపని యెడల, ప్రజాస్వామ్యం ఎక్కడుంటుంది?

ప్రయోజనంలేని సౌకర్యాలు

సంవత్సరాల తరబడి మనం మన కనీసకోర్కెలు వెల్లడిస్తున్నాం కాని ఏంసాధించగలిగామని మనం ఈ నాడు చెప్తుకోగలం? హృదయపూర్వకంగా కాకుండా, కనీసం చేతులారాసైనా మనకు రాజగోపాలాచారిగారి ప్రభుత్వం ఏమ యిచ్చినదో విద్యా, వైద్య సౌకర్యాలు కలుగచేసామంటున్నారు కాని కొంచెం జాగ్రత్తగా పరిశీలించితే యీ సౌకర్యాలు మనకేమీ ఒకరెట్టడంలేదు మన బిడ్డల కాలేజీ చదువుకు సౌకర్యాలు, యస్ జి వోల గృహాలకు వైద్య సౌకర్యాలు ఏర్పరచినట్లుగానే మనకు కాస్తయినా మేలు జరిగినట్లు అవుతుంది

కంజాపురం రైతులకు ఏ విధంగా సంతృప్తిపరచడానికి రాజాజీ ఆర్డినెన్సు ప్రకటించాడో, అదేవిధంగా, మనకు ఆచరణలో అట్టే ప్రయోజనకరంగాని యీ 'సౌకర్యాలు యిచ్చారు

మరో విషయం, ఈనాటికీ మనవను గురించిన 'అంతరంగిక రిపోర్టులు' అమలులో వున్నాయి ఏమిటి 'కాన్ఫిడెన్సు రిపోర్టులు? మీ కు యిష్టమయితే మీకు పోతే అసలు వుద్యోగంలోకి పెట్టుకోకపోతే రద్దు వుద్యోగం యిచ్చిన తర్వాత మాత్రం యస్ జి వో కు విశ్వసించాలి ప్రజాప్రభుత్వ పాలనలో యస్ జి వోలకు అవమానకరమైన యీ 'అంతరంగిక రిపోర్టులు' అమలు జరగడం అత్యంత హాస్యాస్పదం.

మన కోర్కెలు న్యాయమైనవి

మనం ఏమీ పెద్ద పెద్ద కోర్కెలు కోరడంలేదు మన జాంధీశం న్యాయసమ్మతమైనదికేంద్రప్రభుత్వోద్యోగులతోబాటు జీకాలిస్తున్నాం కరువు భత్యం, ఇటి అద్దె అలవెన్సులను పెంచమంటున్నాం మనబాధ్యతా నిర్వహణకే యివి అత్యంతావశ్యకమని విజ్ఞప్తి చేస్తున్నాం

ఆంధ్రరాష్ట్రం అవతరించనున్న ఈ శుభసమయంలో మనం మరల నొకసారి మన కోర్కెలు వెల్లడిస్తున్నాం ఉగాది నాటికి రాష్ట్ర రాజాలని మన అభిలాష అది అవకాశంలేకపోతే, కనీసం యుగపురుషుడు వీరేశలింగంగారి వర్ధంతి నాటికైనా రాష్ట్రం నిర్మాణమౌతుందని మనకు రాజగోపాలాచారిగారి ప్రభుత్వం ఏమ యిచ్చినదో విద్యా, వైద్య సౌకర్యాలు కలుగచేసామంటున్నారు కాని కొంచెం జాగ్రత్తగా పరిశీలించితే యీ సౌకర్యాలు మనకేమీ ఒకరెట్టడంలేదు మన బిడ్డల కాలేజీ చదువుకు సౌకర్యాలు, యస్ జి వోల గృహాలకు వైద్య సౌకర్యాలు ఏర్పరచినట్లుగానే మనకు కాస్తయినా మేలు జరిగినట్లు అవుతుంది

కంజాపురం రైతులకు ఏ విధంగా సంతృప్తిపరచడానికి రాజాజీ ఆర్డినెన్సు ప్రకటించాడో, అదేవిధంగా, మనకు ఆచరణలో అట్టే ప్రయోజనకరంగాని యీ 'సౌకర్యాలు యిచ్చారు

మరో విషయం, ఈనాటికీ మనవను గురించిన 'అంతరంగిక రిపోర్టులు' అమలులో వున్నాయి ఏమిటి 'కాన్ఫిడెన్సు రిపోర్టులు? మీ కు యిష్టమయితే మీకు పోతే అసలు వుద్యోగంలోకి పెట్టుకోకపోతే రద్దు వుద్యోగం యిచ్చిన తర్వాత మాత్రం యస్ జి వో కు విశ్వసించాలి ప్రజాప్రభుత్వ పాలనలో యస్ జి వోలకు అవమానకరమైన యీ 'అంతరంగిక రిపోర్టులు' అమలు జరగడం అత్యంత హాస్యాస్పదం.

మన కోర్కెలు న్యాయమైనవి

మనం ఏమీ పెద్ద పెద్ద కోర్కెలు కోరడంలేదు మన జాంధీశం న్యాయసమ్మతమైనదికేంద్రప్రభుత్వోద్యోగులతోబాటు జీకాలిస్తున్నాం కరువు భత్యం, ఇటి అద్దె అలవెన్సులను పెంచమంటున్నాం మనబాధ్యతా నిర్వహణకే యివి అత్యంతావశ్యకమని విజ్ఞప్తి చేస్తున్నాం

ఆంధ్రరాష్ట్రం అవతరించనున్న ఈ శుభసమయంలో మనం మరల నొకసారి మన కోర్కెలు వెల్లడిస్తున్నాం ఉగాది నాటికి రాష్ట్ర రాజాలని మన అభిలాష అది అవకాశంలేకపోతే, కనీసం యుగపురుషుడు వీరేశలింగంగారి వర్ధంతి నాటికైనా రాష్ట్రం నిర్మాణమౌతుందని ప్రజలకు ఇబ్బంది కలిగించేది ఏదీ ఉన్నా దాన్ని రద్దుచేసేందుకు తాను ఎప్పుడూ సిద్ధమేఅన్నాడు

విదేశాంగమ

ధనార్జనలో వైద్య, న్యాయ వాద వృత్తులకు సామ్యం

మద్రాసు దేశీయ వైద్యకళాశాల తెలుగు సమితి రజతోత్సవాల్లో న్యాయమూర్తి ప్రసంగం

మద్రాసు, జనవరి 24

ఈరోజు సాయంత్రం శ్రీ జేటి ప్రసాద్ రావ్‌చౌదరిగారిచే చిత్రప్రదర్శనానంతరం సమితి పుష్పవాటిక న్యాయమూర్తి సత్యనారాయణగారి అధ్యక్షతన ప్రారంభమయినది.

మల్లిఖార్జునరావుగారు సభాధిపులకు స్వాగతమిచ్చారు.

న్యాయమూర్తి శ్రీ సత్యనారాయణమూర్తిగారు పుష్పవ్యాసిస్తూ, వైద్య వృత్తి, న్యాయవాద వృత్తికి ఒకే ఒక సంబంధమున్నదని అభిప్రాయపడే ఈ రెండు వృత్తులవారు యితరుల కష్టాల మీద తమ జీవనాధారాన్ని సంపాదింపకుండుటారని అన్నారు.

వైద్యులు మానవసేవే ఆదర్శంగా పుచ్చుకోవాలి. మానవ సేవకంటే ఉత్తమోత్తమైనది వుండదని అయితే ధనార్జనలోనూ న్యాయంగా వుండాలని వక్కాణించారు.

మన ఆయుర్వేద శాస్త్రంలో కూడా అమూల్యమయిన వుందులున్నాయని, కాని వాటిని ఇంకా శాస్త్రీయమైన ప్రచారం లభించలేదని, దేవ్వాను విద్యార్థులు అట్టడుగునుపడి బయటకు రాని పద్ధతులను కాలేజీనుంచి వెళ్ళిన తమ శాత పరిశోధన జరపాలని అన్నారు.

తమశాత్, క్రమముల, కీ పుణ, రాజకీయ నాయకులు పంపిన సందేశాలను చదివి వినిపించారు.

కళా సాంకర్యం

ఆ తరువాత డాక్టరు శ్రీపాద గోపాలకృష్ణమూర్తిగారు కళాసాంకర్యమన్నదాన్ని గురించి మాట్లాడుతూ, యీ మాట్లు వర్ణ సాంకర్యాన్ని పలికే వుందని, కళలన్ని విడివిడిగా వున్నవని, యీ మాట మధ్య కచ్చివపేమో అలా అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు

"కళ అన్న మాటకు ప్రాచీన నిర్వచనం చిత్రంగా వుంటుంది కళ అంటే కదలికట, చెదిరిపోయే చేతుగల్గినదని వున్నది. క్రాయగల్గినది మాట్లాడగల్గినది కళ అన్నది, 64 రకాలుగా వుంటుందట. పెద్దలు సంగీతం, నాట్యశిల్ప, శిల్పం, చిత్ర లేఖన, కవిత్వం, యీ అయిదింటినీ లలిత కళలంటారు. లలితకళ అన్నది భారతీయమే ఇది "ఫైన్ ఆర్ట్స్"కి తర్జుమాకాదు

మాటలలో గాని, రూపంలోగాని, రంగులలో గాని, నాదంలో గాని, స్థూలరూపాల ద్వారా గాని రచించగల్గినట్లే భావాన్ని వ్యక్తం చేసినట్లైతే వీటన్నిటిని కళలంటారు

"జీవన జీవనగా వుండిన కళలను ప్రజల కాకర్షణ చేసే నిమిత్తం భరతముని అప్సరసలతో 'నృత్యేంద్ర ఘోష' అనే నాటకం రచించి ప్రదర్శించాడు. ఆయన స్వర, కాళ పదాలన్ని కలిపి కృష్ణలీలాదు కవిత్వం ఏదో మరొక కళలో చేర్చి పుట్టలే"దన్నారు

సంగీతం గురించి ప్రసంగిస్తూ, మన కళ వృద్ధి అవుతున్నదిగాని, పాడైపోవడంలేదని, అట్లు చెప్పటం పాడైపోతున్న జారి లక్షణం అన్నారు. కళ అన్ని వృద్ధిలోకి వస్తున్నవి గనుక అట్లు వున్నట్లుగానే అన్ని కళలు కాలాను గుణ్యంగా మార్పుచెందుతూ వృద్ధి అవుతూ వుంటవిగాని, క్షీణించిపోవని అన్నారు

ఆయన ఇంకా ఇలా అన్నారు

దేశాలయాభిమాన శిల్పకళ, విజయనగరరాజుల కాలంలో వృద్ధి అయింది మనం శాస్త్రశిల్పాన్ని, శిల్పములను కలిపి పోషించటం, సంగీతం, కవిత్వం, నృత్యం మొదలయిన కళలను కలిపి చూచటం కళాసాంకర్యంకావుతుంది కాని మనం కళలను విడివిడిగా వృద్ధిచేయాలి అన్నారు

ఆయుర్వేదం

చాట్టర్జీ ఆచంట లక్ష్మీపతిగారు వైద్య విద్యను గురించి ప్రసంగిస్తూ యిలా అన్నారు "ఆయుర్వేద వైద్యుడు యితర ఏ పద్ధతిలోనయినా సమ్యుయించుటకు స్వేచ్ఛ వున్నది, కాని అట్లు జేయడంలో కొన్ని హద్దులు వున్నాయి వాటిని జాగ్రత్తగా అనుసరించాలి అట్లు లేని యెడల చాల ప్రమాదం వాటిల్లుతుంది" అన్నారు.

ఆయుర్వేదశాస్త్రం, ఏకైక శోధన మనకు తరతరాలుగా వస్తూ వుంటే మంచు మరొక శోధనకు రాకుండునట్లుగా వుండాలని ఆయుర్వేదశాస్త్రం చెప్పకుండునని, అట్లు కాని యెడల ఆ చికిత్స మంచిదికాదని సూచించారు.

అధ్యక్షులు శ్రీ సత్యనారాయణ మూర్తిగారు తమ అంతోపన్యాసంలో యిలా అన్నారు

"అన్ని వైద్యపద్ధతులు గుణగణాలను సమన్వయ పరచుకొని వైద్యశాస్త్రాన్ని ఎక్కువ ఉపయోగకారిగా వుండేట్లు కృషి జేయాలి తెలుగు విద్యార్థి సమితి ప్రతిసంవత్సరం వృద్ధిపొందాలని ఆశిస్తున్నాను" అంటూ తమ ప్రసంగం ముగించారు

తరువాత శ్రీ మాధవపెద్ది సత్యనారాయణగారి సంగీతకచేరి, సమితిసభ్యుల వినోదాలతో సభ ముగిసింది

మహారాష్ట్రంలో క్షామ నివారణ

సహాయ పడవలసిందిగా స్త్రీలకు దుర్గాబాయి ఉద్బోధ

బొంబాయి, జనవరి 24

మహారాష్ట్రంలో క్షామ పీడిత ప్రాంతాలకు వెళ్ళి కరువుతో బాధపడుతున్న ప్రజలకు సహాయపడవలసిందిగా ఈరోజు శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ మహిళా నివాసమందిరి, జరి 25 యితర మహిళా సంస్థల సమావేశంలో ప్రసంగిస్తూ ఉద్బోధించారు

అలా వెళ్ళి పనిచేయలేని స్థితిలో వున్న స్త్రీలు ధనం, కనీస అత్యావసర వస్తువులు మరాళంగా పంపడం ద్వారా సహాయపడవలసిందిగా శ్రీమతి దుర్గాబాయి కోరారు.

మహారాష్ట్రలో కరువు నివారణ కార్యక్రమాన్ని ప్రధాని శ్రీమతి శ్రీమతి దుర్గాబాయికి అప్పజెప్పారు. ఆమె త్వరలోనే కరువు ప్రాంతాలకు వెడతారు

కొరత ప్రాంతాల్లో యిటీవల పర్యటన చేసి వచ్చిన అధికారుల రిపోర్టులను ఇండియా ప్రభుత్వం పరిశీలించుతున్నదని ఆమె తెలియజేశారు. అనధికార సంస్థల సహాయం లేక ఒక్క ప్రభుత్వమే అంతా చేయలేదని ఆమె తెలిపారు.

భారత స్త్రీలను వైశ్య స్త్రీలతో పోల్చుతూ శ్రీమతి దుర్గాబాయి వైశ్య స్త్రీలు దేశమాతకి స్వస్తిచెప్పి తమదేశం కోసం ఎంతటి పనికైనా సిద్ధపడతారని తెలియజేశారు కాని ఇండియా స్త్రీలు తమ హక్కులతోపాటు నిర్వహించాల్సిన బాధ్యతలను కూడా యింకా గుర్తించవలసిన అవసరం ఉన్నదన్నారు

కరువులు ప్రాంతాల కరువునివారణకు వినియోగించేందుకుగా 125 రూపాయలు విరాళమిచ్చారు

దర్భంగా వైద్య విద్యార్థుల సమ్మె

ప్రభుత్వ హెచ్చరిక

పాట్నా, జనవరి 24

దర్భంగా వైద్యకళాశాలలో సమ్మె చేస్తున్న 400 మంది విద్యార్థులు జనవరి 27 వ తేదీలోగా తమ సమ్మెను విరమించుకొని పని లోనికి రావలసిందిగా లేకపోతే కాలపరిమితి లేకుండా కళాశాలను మూసివేయడానికి బీహార్ ప్రభుత్వం నిర్ణయించినట్లు అధికారికంగా తెలుస్తోంది

ఇండియన్ మెడికల్ కౌన్సిల్ బీహార్ కళ్ళ విద్యాలయం మెడికల్ డిగ్రీలను గుర్తించలేదన్న కారణంచేత విద్యార్థులు జనవరి 1 వ తేదీనుండి సమ్మె సాగించుతున్న విషయం పాఠకులకు విదితమే

కౌన్సిలు శాంక్షను చేసిన యిండ్ల అద్దెల అమలు

విజయవాడ బ్రాంచి మున్సిపల్ కార్మికుల దీక్ష

విజయవాడ, జనవరి 26

నిన్న సాయంత్రం 5 గంటలకు విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం వించిపేట రామాలయంలో జరిగింది శ్రీ యల్ వి రత్నంగారు ఉపన్యసిస్తూ, "విజయవాడ మున్సిపల్ కౌన్సిల్ కార్మికుల విషయం తీర్చడ బడ్జెటుకు ముందే యింటి అద్దెలక్రింద రు 49,200 అదనం జీతాలక్రింద 2 లక్షల 55 వేల 60 రూపాయలు తీర్మానించి మద్రాస్ ప్రభుత్వానికి సిఫారసు చేసినారు, కేటి వరకు రాయబారాలద్వారా, రిమైండర్ల ద్వారా ప్రభుత్వాన్ని పత్తిడి చేస్తున్నాం లాభంలేకపోతోందని, వర్కర్స్ ప్రజా సహకారంతో ప్రభుత్వాన్ని లొంగదీయడమే ఏకైక మార్గమని హెచ్చరించారు

"జీవుడు పరమిచ్చిన పూటకూటి వయలేదన్నట్టు" విజయవాడ మున్సిపల్ కౌన్సిల్ తమ స్టాపుకు కావలసిన యింటి అద్దెలు, జీతాలు పెంచకోవటమున్న మద్రాసు ప్రభుత్వం నోటిపరకు అంగీకరించకపోవడం ఘోరమైన విషయం ఈ సందర్భంలో కౌన్సిలర్లు అన్ని రకాల వర్కర్లకు సహాయపడేటట్టు చేస్తామన్నారు కాని హెల్త్ అధికారులు కట్టుబాటులో ప్రజలకు అంటు వ్యాధుల విషయం శ్రద్ధ తీసుకోకుండా వర్కర్స్ మీద నెపం నెడుతున్నారని, వర్కర్స్ తమ ఇంటి అద్దెలు, జీతాలతో పాటు అంటువ్యాధులనివారణకుకూడా కృషి జేయాలని విజ్ఞప్తి చేశారు

విదేప 4 గురు కమిటీ మెంబర్లు మాట్లాడుతూ అధికారులు, ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా నిరసించారు ఇంటి అద్దె అలవెన్సు -అదనం జీతం సాధించుకొనేవరకు వర్కర్స్ నిద్రపోరని, ప్రజా అండతో ప్రభుత్వాన్ని లొంగదీసి తీరుతామని తమ దీక్షను ప్రకటించారు.

జనవరి 27 వ తేదీన వర్కర్లంతా కమిషనరుకు వద్దకు రాయబారం పోవాలని నిర్ణయం తీసుకోబడ్డారు సభ ముగిసింది.

మద్రాసు బ్రిటిష్ సామ్రాజ్యవాద అవశేషాలతో పోరాటం

నూతన పార్టీ లక్ష్యమని ఈజిప్టు ప్రధాని నజీబ్ ఉద్ఘాటన

కైరో, జనవరి 26

ఈజిప్టులోని బ్రిటిషు సామ్రాజ్యవాద అవశేషాలను తుదముట్టించడం, బ్రిటిషుసేనలను దేశంనుండి వెళ్ళగొట్టడం, నూతనంగా స్థాపించబడిన విమోచన సంస్థ ఆశయాలని ప్రధాని నజీబ్ నిన్న జరిగిన బహిరంగసభలో వివరించాడు

"ఈరోజు బ్రిటిషువారు ఈజిప్టుకు రాజకీయ స్వాతంత్ర్యం ఇవ్వటానికి సిద్ధపడ్డారు అప్పుడు మన దేశంలోని రాజకీయ పార్టీలన్నీ, అధికార దాహంతో ఎగబడ్డారు ఈ అవకాశాన్ని తీసుకొని పోరాట రాజ నిషేధం తృప్తిగా స్థాపించాడు

"రాజకీయపార్టీలు, దేశక్షేమం విషయం మరచిపోయి, ధన సంపాదన, ప్రధానాంశం చేసుకున్నారు అన్ని పార్టీలవారుకలసి, లంచాలద్వారా, ఇతర విధాల వివరీతంగా డబ్బు సంపాదించారు ఈ విషయాలన్నీ టి గీ, ఫరూక్ రాజు సహించాడు. అందుకు ప్రతిఫలంగా ఫరూక్ రాజు నిరంకుశత్వాన్ని ఈ పార్టీలు సహిస్తూవచ్చాయి ఇక వారిద్దరి మధ్యగల అవమానకరమైన సంధి కనుక నే అన్ని రాజకీయపార్టీలను రద్దుచేయవలెనని నిశ్చయించింది

సామ్రాజ్యవాదుల పెత్తనం

"దేశంలోని ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకొని బ్రిటిషు సేనలు శాశ్వతంగా నూయెజ్‌లో మకాం చేసినవి శాశ్వతంగా స్థావరం అయింది సూయెజ్ కాలవప్రాంతరక్షణ తమ ఆశయమని చెప్పుతూ బ్రిటిషువారన్నారు ఇప్పుడు ఈ ప్రదేశ శాంతి రక్షణ దృష్ట్యా ఇక్కడే తమ సైన్యాలను ఉంచుతున్నామంటున్నారు

"ఇది మనం సంహించలేము. అంతా మొదటినుండి ప్రారంభించాలి, ఇక ముందు, దేశద్రోహము ప్రజాద్రోహము జరగదని, సామ్రాజ్యవాదులతో రాజీ పడటం జరగదని హామీ ఇస్తున్నాను" అని జీబ్ అన్నాడు

"నూతన బ్రిటిషువారు ఈజిప్టుకు రాజకీయ స్వాతంత్ర్యం ఇవ్వటానికి సిద్ధపడ్డారు అప్పుడు మన దేశంలోని రాజకీయ పార్టీలన్నీ, అధికార దాహంతో ఎగబడ్డారు ఈ అవకాశాన్ని తీసుకొని పోరాట రాజ నిషేధం తృప్తిగా స్థాపించాడు

"రాజకీయపార్టీలు, దేశక్షేమం విషయం మరచిపోయి, ధన సంపాదన, ప్రధానాంశం చేసుకున్నారు అన్ని పార్టీలవారుకలసి, లంచాలద్వారా, ఇతర విధాల వివరీతంగా డబ్బు సంపాదించారు ఈ విషయాలన్నీ టి గీ, ఫరూక్ రాజు సహించాడు. అందుకు ప్రతిఫలంగా ఫరూక్ రాజు నిరంకుశత్వాన్ని ఈ పార్టీలు సహిస్తూవచ్చాయి ఇక వారిద్దరి మధ్యగల అవమానకరమైన సంధి కనుక నే అన్ని రాజకీయపార్టీలను రద్దుచేయవలెనని నిశ్చయించింది

తన ఉపన్యాసాన్ని ముగిస్తూ నజీబ్ ఇలా అన్నాడు

"భవిష్యత్తుపై దృష్టి విశ్వాసం ఉంచండి - ఈజిప్టు విజేతలు అన్నదూరలకు వంచదని ప్రపంచానికి స్పష్టం చేయండి" అన్నాడు

ఉన్న కూలిని దిగ్గోసి కనీసకూలి వేతనాలు

గుంటూరు జిల్లా వ్యవసాయ కూలీ సంఘ కార్యవర్గం విమర్శ

రేపల్లె, జనవరి 26

మద్రాసు ప్రభుత్వం ప్రకటించిన కనీస కూలివేతనాల ముసాయిదా ప్రస్తుతం అమలులో నున్న కూలీరేట్లను దిగగొయ్యడమేనని విమర్శిస్తూ యిటీవల పల్లెకోవలో సమావేశమైన గుంటూరుజిల్లా వ్యవసాయకూలీసంఘ కార్యవర్గం తీర్మానించింది.

జనవరి 22, 23 తేదీలలో గుంటూరు జిల్లా వ్యవసాయకూలి సంఘ కార్యవర్గ సమావేశం శ్రీ గొబరూడి జోసెఫ్ గారి అధ్యక్షతన పల్లెకోవలో జరిగింది వివిధ సమస్యలపైన తీర్మానాల చర్చలు జరిగిన తదుపరి గానాయి ఈ క్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించబడ్డాయి

సర్వాంధ్ర రాష్ట్రానికి 58 రోజులు సరాసరి కనీసవేతనాన్ని అమలుపరిచేదానం చేసిన శ్రీ పాట్టి శ్రీరాములు గారికి, రాష్ట్రంలో శాసనసభలో ప్రజాప్రతినిధులు పోలీసు కాల్పులకు గురై అసువులు బాసిన కృషీవలురందరికి జోహార్లర్పించాడం. కృషీవలుల కష్టంకాలకు సానుభూతి తెలియజేసారు. కాలాలు పెంచకోవటమున్న మద్రాసు ప్రభుత్వం రేటిపరకు అంగీకరించకపోవడం ఘోరమైన విషయం ఈ సందర్భంలో కౌన్సిలర్లు అన్ని రకాల వర్కర్లకు సహాయపడేటట్టు చేస్తామన్నారు కాని హెల్త్ అధికారులు కట్టుబాటులో ప్రజలకు అంటువ్యాధులనివారణకుకూడా కృషి జేయాలని విజ్ఞప్తి చేశారు

విదేప 4 గురు కమిటీ మెంబర్లు మాట్లాడుతూ అధికారులు, ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా నిరసించారు ఇంటి అద్దె అలవెన్సు -అదనం జీతం సాధించుకొనేవరకు వర్కర్స్ నిద్రపోరని, ప్రజా అండతో ప్రభుత్వాన్ని లొంగదీసి తీరుతామని తమ దీక్షను ప్రకటించారు.

జనవరి 27 వ తేదీన వర్కర్లంతా కమిషనరుకు వద్దకు రాయబారం పోవాలని నిర్ణయం తీసుకోబడ్డారు సభ ముగిసింది.

కనీస వేతనాల చట్టం

వ్యవసాయ కూలీలకు కనీస వేతనాల చట్టం అటూ యిటీవల మద్రాస్ ప్రభుత్వం ప్రకటించిన ముసాయిదాను తమ వ్యతిరేకతను తెలియజేసారు; కోతలు, కట్టివేతలు మొదలగు ముఖ్యమైన పనులకు కనీస వేతనాలు నిర్ణయించకుండా సామాన్యపు పనులైన దుక్కిదున్నుటలు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం ఊడ్పులకు 0-12 0 నిర్ణయించడము కనీస కూలి కాకపోగా, ఉన్న కూలిని దిగగొయ్యడమేనని వివరించారు.

పనులవత్తిడి, వ్యవసాయకూలి ఉద్యమము వున్న గ్రామాలలో యీనాడు కూలీకి నాట్లు సమయంలో 8 మానికల నుండి 4 మానికల కూలి యిస్తున్నారు పని తీవ్రతనుబట్టి 5 మానికల ఇస్తున్న గ్రామాలుకూడా వున్నాయి కోతలకాలములో 8 మానికలకడ్డే, 4 మానికలయిస్తున్న గ్రామాలు అనేకం జిల్లాలోని అత్యధిక గ్రామాలలో 4 మానికల కూలి అమలులోవుంది అందులను బట్టు, కోతలుగానల పనులకు ఏ గ్రామంలోను 4 మానికల కూలి తక్కరాదని, సర్వసామాన్యంగా అమలులో వున్న యీ కూలిని (4 మా) కనీస కూలిగా చట్టంలో రూపొందించాలని కోరారు

నూర్పిడి (మోటాలు) సమయంలో 6 నుండి 8 మానికల సాధింపే గ్రామాలు కూడా వున్నాయి ఏ గ్రామంలోనైనా సరే 4 మానికల కూలి (భోజనంపెట్టి) కి తగ్గిన కూలి యివ్వడం జరుగడంలేదు. సర్వసామాన్యమైన కూలి 6-మానికలగా గుర్తించబడుతుంది కాబట్టి నూర్పిడికి 6 మానికల కూలిని కనీస కూలిగా నిర్ణయించాలని కోరారు.

పని వత్తిడిలేని కాలంలో ఏ వ్యవసాయపు పనికైనా కూలి (కూలీలు వగైరాలకు) 8 మానికలకూలి నిర్ణయించాలని వివరించారు.

పెట్టుబడి ప్రాంతాలలో సర్వసామాన్యంగా యిస్తున్న 4 శేర్ల గట్టి ధాన్యాన్ని కనీసకూలిగా నిర్ణయించాలి.

నూర్పిడి పనులకొంటెం కష్టం గాబట్టిన్ని, యిప్పటికీ పెద్ద గ్రామాలలో యీ పనులకు 6 శేర్లు యిస్తూవుండటం జరుగుతోంది కాబట్టి - ఈ 6 శేర్ల గట్టి ధాన్యము కనీస కూలిగా నిర్ణయించాలి పుగాకు కాసే ప్రాంతాలలో 100 కర్రలకు (పుట్టికి) యిస్తూవుండు 5-0 0, 5 8 0 యిస్తున్నారు. అనేక గ్రామాలలో 6 రూపాయలు కావాలని డిమాండుచున్నది కాబట్టి పుగాకు పనులకు పుట్టికి 6-0-0 కనీస కూలిగా నిర్ణయించాలని కోరుతున్నాం ఈ రేటు అమలుకోసే ఒక్కొక్కరికి 18 గంటలు పనిచేసినందుకు 2-0-0 గిట్టుతుంది.

వ్యవసాయంలో పత్తిశీలిని కలుపు లాంటి పనులకు 1½ శేర్ల గట్టి ధాన్యం కూలిగా నిర్ణయించవలసి.

ప్రధానంగా కూలి విధిగా ధాన్యరూపేణాయే చెల్లించాలి. కూలి గనుక డబ్బు ఇచ్చినచో ఆజారు ధాన్యానికి మార్కెటులో వున్న రేటు ప్రకారం డబ్బు యివ్వాలి.

పంచాయితీ ఎన్నికలు

పేద ప్రజల స్వేచ్ఛను అరికట్టి బహిరంగ ఎన్నికల పద్ధతిని ప్రభుత్వంఅమలు జరుపుటను నిరసించారు.

పంచాయితీ బోర్డు ఎన్నికల్లో అభ్యర్థుల పెనమండిపోతుం, పెదపల్లి లాంటి అనేక గ్రామాలలో అంతేలా గారడీలు, దాన్ని సమర్థిస్తున్న ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ, 'పెంటే జానికి బాధ్యులైన అధికారులపై చర్యతీసుకుని ఆయా గ్రామాలలో తిరిగి మొన్నికలు జరపాలని డిమాండు చేసారు మెజారిటీపార్టీని మైనారిటీ గానూ, మైనారిటీపార్టీని మెజారిటీ గానూ చిత్రించి ఎన్నికల ఫలితాలు ప్రకటించడానికి అవకాశం కల్పించే ఈ ఎన్నికల పద్ధతిని ఇప్పుడైనా పరిత్యజించి ప్రజల అభిప్రాయాని కనుగుణంగా యికముందటనైనా రహస్య ఎన్నికల పద్ధతిని అమలుజరపాలని ప్రభుత్వాన్ని డిమాండు చేయడం జరిగింది

బంజరు సమస్య, హరిజన బడ్జెటు, కౌలుదార సమస్యలపైకూడా చర్చించి తీర్మానాలు చేయబడినాయి.

28 రాత్రికి గొబరూడి జోసెఫ్ గారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది కె మాలకొండయ్య (ఎం ఎల్ ఎ) జిల్లా వ్యవసాయ కో ఆపరేటివ్ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ జోసెమోసె, రేపల్లె తాలూకా వ్యవసాయ కూలీ సంఘ ప్రధాన కార్యదర్శి పి లక్ష్మణ రావుగార్లు వివిధ సమస్యలపైన ఉపన్యసించారు

ఉపన్యాసాల అనంతరం 'వీర కంకణ' అనే నాటిక ప్రదర్శించబడింది.

"కష్టజీవుల పార్టీకి మా తోడ్పాటు"

రామచంద్రపురం, జనవరి 20

కూర్పు గోదావరిజిల్లా రామచంద్రపురం తాలూకా మండపాడు, శేషకరం గ్రామాలలో యిటీవల తీర్థయాత్రలు జరిగాయి ఆ తీర్థ యాత్రలలో శేషకరం పాకల యువకులు 'కష్టజీవుల పార్టీకి మా తోడ్పాటు' అంటూ డబ్బాల ద్వారా రు. 25-2-0 లు వసూలు చేసి రామచంద్రపురం తాలూకా కమ్యూనిస్టు కమిటీకి అందజేశారు

వంశధారా ప్రాజెక్టులను వెంటనే నిర్మించాలి

కొర్నిసభలో డిమాండు

కొర్ని, జనవరి 22

శ్రీకాకుళంజిల్లా కొర్ని గ్రామంలో యిటీవల వ్యవసాయకూలి బహిరంగసభ జరిగింది. తాలూకాలోనుండి గ్రామాల నుండి 2 వేలకుపైగా నిజాదాలిచ్చు బడటూ వచ్చిన ప్రజల సభకు పోడ రైతాంగ సభకు శ్రీ చౌదరి జగ్గారావు అధ్యక్షత వహించారు

జిల్లాకార్యదర్శి శ్రీ టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కరతరాల నుండి ఆర్థికంగా, సాంఘికంగా అణచివేయబడిన వ్యవసాయ కూలీలస్థితిని బాగుపరచడానికి అయిన సంక్షేమాలంగా అభివర్ణించబడుతున్న కొర్నిసభ ప్రభుత్వం యేమీ కృషి చేయలేదని అన్నారు. సంవత్సరం మొత్తంమీద మూడు మూసాల మాత్రమే పనులు దొరకుతున్న శ్రీకాకుళం జిల్లా వ్యవసాయ కూలీలకు సుఖధార కాగా వలి ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం పెంటనే పూనుకొని పనులు, నీటి ఒప్పందాలు కల్పించి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడాలని అరుణుకొనారు ప్రజాందోళన సాగించాలనీ అన్నారు.

శ్రీ యం అప్పాయి కార్యదర్శి మాట్లాడుతూ వ్యవసాయ కూలీల ఘోల ఆర్థికకష్టం, సంఘాయితీ ఎన్నికలలో ప్రజా ప్రతినిధులను కొనటట్టే కొలిపించడం వలనీన అవస్థలను గురించి వివరించారు

ఈ గా శ్రీ వి దేవి శాస్త్రి నిర్మాణం జరగాలనీ వంశధారా నదిగా వలి ప్రాజెక్టులు కట్టాలని కలింగపట్నం రేవు అభివృద్ధి జేయాలని కోరుతూ తీర్మానాలు చేసారు.

నౌపడా సాల్టువర్కర్సు యూనియన్ స్థాపన

నౌపడా, జనవరి 28

శ్రీకాకుళంజిల్లా కొర్నిలికాలూకా ఉప్పు పరిశ్రమ వర్కర్ల సమావేశం యిటీవల జరిగింది సభకు శ్రీ యం రామారావు అధ్యక్షత వహించారు.

సాల్టువర్కర్ల యొక్క సమస్యలను గురించి చర్చించిన విస్తృత ముఖ్య తీర్మానాలు చేశారు.

తమ సంఘం 'నౌపడా సాల్టు వర్కర్స్ యూనియన్' అనే పేరుతో రిజిస్టరుచేయించాలనీ, ఒక కార్యక్రమము యేర్పాటుచేసి రిజిస్ట్రేషన్ పనైనా నిర్వహించేందుకు 7 గురితో కూడిన ఒక కమిటీని ఎన్నుకున్నారు యూనియన్ యేర్పాటును గురించి లేబర్ కమిషనర్‌కు తెలియజేయడానికి నిర్ణయించేసారు

మంగొల్లు

మంగొల్లు వ్యవసాయ కూలీలు - సుమారుగా 1000 నుండి 2½ యకరాలు దొన్న కోతలోని 25 మానికలు దొన్నులు కమ్యూనిస్టుపార్టికి విరాళంగా యిచ్చారు

కమ్యూనిస్టు పార్టీ నిధికి కష్టజీవుల కానుకలు

బాపట్లమండలం, జనవరి 22

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా దామరమడుగు గ్రామంలో 85 మంది మధ్యాహ్నం వరకు పని కోతలయగా వచ్చినవారు 25-0-0లు కమ్యూనిస్టుపార్టికి విరాళంగా ఇచ్చారు వీరిలో ఒక్క వ్యవసాయకూలీలే గాక, పేద, మధ్య తరగతి రైతులు, యువకులు, వ్యాపారస్తులు, కాలేజీ స్టూడెంట్సు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

నందిగామ తాలూకా గ్రామాలలో

నందిగామ తాలూకా సోమవరం గ్రామంలో పార్టీ ఫండు వసూళ్లు ప్రారంభించారు వివిధ అభిప్రాయాలు కలవారుకూడా ఉత్సాహంగా పార్టీ నిధికి వడ్లు సమర్పించారు 100 మనుం బాల వారు 7 బస్తాల వడ్లు యిచ్చారు

ముచ్చింతల గ్రామంలో కూడా 10 బస్తాల వడ్లు పార్టీ నిధికి సమర్పించారు ఈ గ్రామం చాలా చిన్నదైన ప్పటికీ ఉత్సాహంగా యిచ్చారు

దాచవరం గ్రామంలో రు 53 0 0లు పార్టీ నిధికి సమర్పించారు

శేషనపాడులో 80 మంది కోతలో

పాటర్లగూడెం	100 మా॥	దొన్నులు
జగన్నాథపురం	95 మంది	96 మా॥
కంతేరు	20	20 రూ॥
చన్నారావుపాలెం	50 మంది	54 మా॥
పేరుపాడు	20	18 రూ॥
జుజ్జూరు	30	25 మా॥
అనిగండ్లపాడు	25	25 రూ॥
మాచినేనిపాలెం	7	15 మా॥
కనకపాడు	65	70మా, 14రూ॥
తోటదర్శ	25	25 మా॥
పెద్ద మహమ్మదుపేట	40	35 రూ॥
చెట్టు కొమ్ముపాలెం	120	96 మా॥

గ్రామాల్లో కోతలుకోసి 480 మా॥ దొన్నులు 112 రూపాయలు పార్టీ నిధికి సమర్పించారు

కడపజిల్లా టీచర్ల కడగండ్లు

కడప, జనవరి 22

కడపు ప్రాంతమైన కడప జిల్లాలో గ్రామములలో పాఠశాలలు [illegible] పనులు పెట్టుకున్నారు వీరికి జీతాలు కూడా వారి తల్లిదండ్రుల వెంట పనులకు వెళ్ళడం, పాఠశాలలో హాజరు తక్కడమనేది సాధారణము. కాని అధికారులు మాత్రము ప్రతి ఉపాధ్యాయునికి సగటు హాజరు 20 మంది వుండవలెనే తమ చట్టమును ప్రాథమికోపాధ్యాయులపై అమలు జరుపుతున్నారు. మరి కొంతమంది ఉపాధ్యాయులను ఊచకోత కోయడాన్తున్నారు కొన్ని పాఠశాలలకు నోటీసులు జారీ చేయబడినవి మీరు సగటు హాజరు, రోలు అభివృద్ధిచేస్తేగాని లేనిచో తీవ్రముగా కొత వుంటుందని తెలుపుతున్నారు.

యిప్పటికైనను పరిస్థితులను గుర్తించి సగటు హాజరు 20 నుండి 15 కు తగ్గించాలని కడపజిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ బోడాల పుల్లన్నగారు విజ్ఞప్తిచేస్తున్నారు అనేకమంది తర్ఫీదు పొందిన ఉపాధ్యాయులే నిరుద్యోగులుగా వుండే నేటి పరిస్థితులలో, పనిచేయు ఉపాధ్యాయులకే తొలగించబూనడం అన్యాయమని ఆయన విమర్శిస్తున్నారు పాఠశాలలో బాల బాలికలకు ఉచిత భోజన పెంటట్లు ఏర్పాటుచేయడం, విద్యాభ్యాసానికి అవసరమైన వస్తువులు ఉచితంగా సప్లయి చేయడంద్వారా కొంతవరకు సగటు హాజరు అభివృద్ధి చేయవచ్చునని శ్రీ పుల్లన్నగారు సలహాఇస్తున్నారు

సభలు సమావేశాలు

సత్తెనపల్లి తాలూకా వ్యవసాయ కూలీ సంఘ కార్యవర్గ సమావేశం ఈ నెల 28 వ తేదీ పెదకూరపాడులో జరుగుతుంది

రేడియో

జనవరి 28 బుధవారం

విజయవాడ (337.1 మీటర్లలో)

ఉదయము 7-0 (తె. వా); 7-15 మద్రాసు వలె, 7-30 మద్రాసు వలె, 8-0 (ఆం. వా), మధ్యాహ్నము 12 30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు, 1 0మద్రాసువలె, 1-30మద్రాసు వలె, 1-40 (హిం వా), 1-50 (తె వా) 2 0 మద్రాసు వలె, 2-15 ఉన్నత పాఠశాలావిద్యార్థులకు, 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు, సాయంత్రం 5 30 టి జి ఎస్ వీరరాఘవాచారి, 5 50 కె కణ్ణన్ వేణువు; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, 6-15 సంగీత శిక్షణ, 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7 0 (తె వా), 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7 30 కల్పలత, 7 45 గ్రంథ విమర్శనము పువ్వాడ శేషగిరిరావు, 8 0 దుర్గాపతిచరిత్రాత్మక రూపకము, రచన ఎస్ ఉపేంద్రశర్మ 8-30 టి జి ఎస్ వీరరాఘవాచారి, 9 0 (ఆం వా), 9-15 వి వి కరంకర్, ఆలిండియా రేడియో హైదరాబాద్ సౌజన్యముతో, 9-30 సమాప్తి

మద్రాసు (బి). 370.3 మీటర్లలో

ఉదయము: 7-0 (తె వా); 7-15 ఎస్ వి వసంత కోకిల; 7-30 వీణ, మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమము, 12 30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు, 1-0 గీతమాధుర్య 1-30 (ఆం వా), 1-40 గీతమంజరి, 1 50 (తె. వా), 2-0 గోటు-వాద్యం, 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు, 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు, (తమిళము), సాయంత్రం 5-30వద్దో పంత్, 6-15 వయోలిన్, 6 30 గ్రామస్థుల కార్యక్రమము, 7-0 (తె వా), 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7 30 జ్ర సమ్మేళనం; 7 45 కాళిదాస గ్రంథాల ప్రసంగము, వి ఎ. శ్రీనివాసాచార్యులు, 8 0 విజయవాడ వలె, 8 30 శ్రీనివాస్, 9 30. బెల్లారి టి ఆర్ వి రాఘవులు క్లారినెట్, 10-0 కాస్త్రీయ సంగీతము, 10-30 సమాప్తి.

హైద్రాబా

సోవియట్ రష్యాకు పర్వ్యా సూనె అమ్మకం

అమెరికా అభ్యంతరం

వాషింగ్టన్, జనవరి 24

సోవియటు రష్యాకు పర్వ్యా తన సూనెను ఏమాత్రం అమ్మరాదని అమెరికా రాయబారి హెండర్సన్ అభ్యంతర పెట్టాడు

ఆంగ్లో-పర్షియన్ సూనె కంపెనీలో బ్రిటిష్ ప్రభుత్వం ఇరవయ్యవ వంతు వాటా కలిగి ఉన్నది. ఈ సంస్థ ఇరాన్ లో జాతీయం అయిన తరువాత ఇరాన్ ప్రభుత్వం దీని ఆస్తులను స్వాధీనం చేసుకుంది. ఇరాన్ చమురు పరిశ్రమ జాతీయం అయిన తరువాత ఇరాన్ నుండి ఎగుమతి అవుతున్న చమురులో 40 శాతం సోవియట్ రష్యా కొనుగోలు చేస్తోంది. ఇరాన్ చమురు పరిశ్రమ జాతీయం అయిన తరువాత ఇరాన్ నుండి సోవియట్ రష్యా కొనుగోలు చేసిన చమురు పరిమాణం ఇప్పటికీ ఇరాన్ ఎగుమతి చేసిన చమురులో 40 శాతం అని తెలుస్తోంది.

"కమ్యూనిస్టు దేశాలకు యుద్ధానికి పనికి వచ్చే వస్తువులను సప్లయి చేసే ఏ దేశంతోనూ అమెరికా వ్యాపార సంబంధాలు పెట్టుకోరాదని" లోగడ అమెరికా ప్రభుత్వం ఒక చట్టం చేసింది. ఆ చట్టాన్ని చూపించి హెండర్సన్, ప్రధాని ముసాదిక్‌కు చెబితే సరిపోతుంది.

ఈ సంభాషణలు పర్యవసానం ఒకటి రెండు రోజులలో తేలిపోతుందని తెలుస్తున్నది.

30 మంది ఆఫ్రికన్‌ల అరెస్టు

కెన్యా ప్రభుత్వ నిర్బంధ విధానం

నైరోబీ, జనవరి 25

నిన్న కెన్యా పోలీసులు 30 మంది ఆఫ్రికన్లను అరెస్టు చేశారు. ఇందులో అనేకులు స్త్రీలు కూడా ఉన్నారు.

బ్రిటిష్ భూస్వాములు కోజర్ ఎనిక్, అతని భార్య, కుమారుడు హత్య చేయబడ్డారు. ఆఫ్రికన్లు ఈ హత్యకు కారణమని ప్రభుత్వం ఆరోపించి నిర్బంధ విధిగా అరెస్టులను ప్రారంభించింది.

హత్య జరిగిన ప్రాంతానికి 5 మైళ్ళ దూరంలో ఈ ప్రజలు నివసిస్తున్నారు. అయినప్పటికీ వీరే హంతకులని ప్రభుత్వం నిర్ణయించి పట్టుకొన్నారు.

ఎల్గర్డా కొండప్రాంతంలో బ్రిటిష్ సైనికులు, కేటలక్కల సహాయంతో గాలిస్తున్నారు.

కెన్యాలో బ్రిటిషు దౌర్జన్య కాండ

లిబరల్ పార్టీ ఖండన

లండన్, జనవరి 26

కెన్యాలో బ్రిటిష్ సామ్రాజ్యవాదు లవలంబిస్తున్న నిర్బంధ విధానాన్ని ఖండిస్తూ బ్రిటిష్ లిబరల్ పార్టీ కార్యవర్గం ఒక తీర్మానం చేసింది.

అతీర్మానంలో లిబరల్ పార్టీ కార్యవర్గం ఇలా తెలియజేసింది. "కెన్యాలో బ్రిటిష్ సామ్రాజ్యవాదు లవలంబిస్తున్న నిర్బంధ విధానం మానవజాతికే విరుద్ధం. అయితే ఆఫ్రికన్ ప్రజలు అనేక బాధలకు గురి కావడం బ్రిటిష్ ప్రభుత్వం తమ విధానాన్ని మార్చి, పార్లమెంటరీ సాంప్రదాయాలను కెన్యాలో ప్రవేశపెట్టాలి," అని ఆతీర్మానం వివరించింది.

ప్రకటనలో "శాంతి స్థాపనకొక సంస్థను స్థాపించకలేనని, ఆ సంస్థకు తగిన సైనికబలం కూడా ఉండకలేనని" పేర్కొన్నారు. ఆ తీర్మానం జరిగింది.

వెనుకబడిన ప్రాంతాలలో కనీస పారిశ్రామిక కనీస కారణాలను పరిశీలించకలేనని పేర్కొన్న తీర్మానం ఆమోదించబడ్డది.

ఈ తీర్మానాలన్నీ ఏప్రిల్‌లో జరుగబోయే లిబరల్ పార్టీ మహాసభలో ప్రవేశపెడతారు.

అవసరమైతే సైన్య సమీకరణ

ఈజిప్టు ప్రభుత్వ కొత్త ఉత్తర్వు

కైరో, జనవరి 25

ఏక్షణంలోనైనా సైన్య సమీకరణ చేపట్టుటకు ప్రభుత్వానికిస్తూ, ఈజిప్టు ప్రభుత్వం ఒక ఉత్తర్వు జారీచేసింది. భటులను, రవాణాసౌకర్యాలు, ఆహార పదార్థాలు ముడిపదార్థాలు మొదలైన వాటిని ప్రభుత్వం సైనిక అవసరాలకు సేకరించవచ్చునని కూడా ఈ ఉత్తర్వులో స్పష్టంచేయబడ్డది.

సూడాన్‌పై బ్రిటనుకు ఈజిప్టు ప్రభుత్వం ఇచ్చిన పదవులను సమాధానపత్రం ఒకటి రెండు రోజులలో అందజేయబడుతుందని బ్రిటిష్ సూచనలను ఈజిప్టు నిరాకరించిందని తెలుస్తున్నది.

గత సంవత్సరం, సూడాన్ ప్రాంతంలో బ్రిటిషు కాల్పులవలితగా చనిపోయిన మృతవీరుల గౌరవార్థం నేడు ఈజిప్టు అంతటా ఉత్సవాలు జరుగుతున్నవి.

ఇతర దేశాల సేనల్ని కొరియా రంగంలో దింపే ప్రయత్నాలు

జరిగాయని వాన్‌ఫ్లీట్

సియోల్, జనవరి 25

కొరియారంగంలో అమెరికన్ సర్వసేనాని పదవినుండి నిష్క్రమిస్తున్న జనరల్ వాన్‌ఫ్లీట్, పత్రికావిలేఖరులతో సంభాషిస్తూ, మిత్రరాజ్య సమితిలోని తక్కిన దేశాలను అదనంగా సేనలను, సామగ్రిని పంపమని ఎన్నోసార్లు అభ్యర్థించానని, కాని ఎవరూ పంపలేదని బాహాటంగా అన్నాడు.

దక్షిణ కొరియా సేన ఇప్పుడు బాగా ఆరితేరిందన్నాడు.

ఆంధ్రులకు వున్నవి 10 జిల్లాలేనట

ముఖ్యమంత్రి రాజాజీ అభిప్రాయం

న్యూఢిల్లీ, జనవరి 25

ఆంధ్రులకు వున్నవి 10 జిల్లాలు మాత్రమేనని నేటి ఉదయం ఇక్కడ ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ ముఖ్య మంత్రి రాజగోపాలాచారి అభిప్రాయం ప్రకటించారు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి సంబంధించిన పనులన్నీ 3, 4 నెలల్లో పూర్తి అవుతాయని కూడ రాజాజీ సూచించారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి ఆంధ్ర ప్రాంతాలకు, శేషించిన మద్రాసు రాష్ట్ర ప్రాంతాలకు విడివిడిగా, జిల్లాలవారీగా బడ్జెటు లెక్కలు తయారు చేయబడుతున్నాయని తెలిపారు.

ఆంధ్రరాష్ట్ర సమస్యపై అనేక మెమొరాండములు, ప్రసంగాలు, ప్రకటనలనుగురించి పత్రికలలో వార్తలు వస్తున్నవని, వీటన్నిటి విషయం తాను, ఆర్థికమంత్రి సుబ్రహ్మణ్యం, ఇతర మంత్రులు చూసుకోగలమని రాజాజీ పేర్కొన్నారు. తమిళులలో విశ్వత అవసరమని చెప్పారు.

"ఆంధ్రులు మద్రాసు రాష్ట్రం నుంచి విడిపోదల్చుకున్నారు. వారికి 10 జిల్లాలున్నవి. తమిళులు తమలో తాము తగవులాడుకుంటే వారేమి పంచుకోగలరు? తమజిల్లాలనే తాము పంచుకోగలరా? అందుచేత తమిళులు మరల విధిజనతీర్పు ప్రకటించారు. ఆంధ్రరాష్ట్రనిర్మాణం తర్వాత తమిళుల ముఖ్య విధ్యత చాల అవసరం" అని రాజాజీ చెప్పారు.

ప్రజాసోషలిస్టు పార్టీతో సోషలిస్టుల విభేదాలు

సోషలిస్టుపార్టీ ఆడ్‌హాక్ కమిటీ వివరణ

కలకత్తా, జనవరి 25

ప్రజాపార్టీతో విలీనీకరణను వ్యతిరేకించిన సోషలిస్టులు జూన్ మాసంలో ఉత్తరప్రదేశ్‌లో ఒక కన్వెన్షన్ జరిపి సోషలిస్టుపార్టీగా సంఘటితపడి వ్యవహరించడానికి నిర్ణయించుకొన్నారు.

మూడు రోజులుగా యిక్కడ సమావేశమవుతున్న సోషలిస్టు పార్టీ జాతీయ అడ్‌హాక్ కమిటీ ఒక ప్రకటన చేస్తూ యిదివరకటి సోషలిస్టుపార్టీ కార్యక్రమాన్ని, కార్యాచరణను తాము అనుసరించడానికి నిశ్చయించుకొన్నామని తెలిపింది. అయితే ఆఖరున మనుషులంటే జరగబోయే పార్టీ అఖిల భారత కన్వెన్షన్‌లో కొన్ని సవరణలు చేయబడతాయని పేర్కొన్నది.

సోషలిస్టు పార్టీ మాజీ అగ్రనాయకులు సోషలిస్టుసిద్ధాంతానికి తిలోదకాలిచ్చి అవకాశ దృష్టితో ప్రజాపార్టీ విలీనీకరణ అయిందని అడ్‌హాక్ కమిటీ తన ప్రకటనలో స్పష్టం చేసింది.

సోషలిస్టుపార్టీ నాయకులు ప్రజా సోషలిస్టు పార్టీతో తమకుగల విభేదాలను ఈ క్రిందివిధంగా పేర్కొన్నారు.

ఒకటి కొత్తగా ఏర్పడిన ప్రజా సోషలిస్టుపార్టీ (పి యస్ పి) అది కనకు సోషలిస్టుపార్టీ తన జీవిత లక్ష్యాధ్యేయంగా పెట్టుకొన్న సోషలిజాన్ని విస్మరించడం.

రెండు పి యస్ పి గాంధీగారి అహింసా సూత్రాన్ని ఖచ్చితంగా అనుసరిస్తుంది. సోషలిస్టుపార్టీ అలా కాక సాయుధ తిరుగుబాటుతో సహా అన్ని ప్రజాతంత్ర విధానాలను అనుసరించుతుంది. అయితే ఈ విధానాన్ని ప్రజా సమ్మతి ఉన్నప్పుడే అది చేయబడుతుంది.

మూడు పాకిస్తాన్‌పై ఆర్థిక ఆంక్షలు ప్రయోగించాలన్న పి యస్ పి వాదనను సోషలిస్టులు అంగీకరించడం. కాలంగు పి యస్ పి బలపరచే భూదాన ఉద్యమం మనదేశంలోని భూ సమస్యను పరిష్కరిస్తుందనే నమ్మకం సోషలిస్టులకు లేదు.

సోషలిస్టుపార్టీకి భారత కమ్యూనిస్టుపార్టీతోకూడా విభేదాలున్నాయి. అయితే ప్రత్యేక సమస్యలపై సోషలిస్టు పార్టీ తరిమ్మా అన్ని మార్క్సిస్టుపార్టీలతోకలసి పనిచేయడానికి ప్రయత్నించుతుంది. సోషలిస్టుపార్టీ మార్క్సిజాన్ని నమ్మకుండి ఒక్క యుగోస్లావ్ రెడ్ యూనియన్ కాంగ్రెసుతోతప్ప సోషలిస్టుపార్టీ తదితర ఏ సంస్థలతోనూ నిర్మాణరీత్యా సంబంధం పెట్టుకోదు.

టిటో, టర్కీ మిలిటరీ ఒడంబడిక

బెల్‌గ్రేడ్, జనవరి 25

టర్కీ, యుగోస్లావియా ప్రభుత్వాలు, పరస్పర మిలిటరీ సహకార ఒడంబడికను పటిష్టపరుస్తున్నట్లు నేడు అధికారికంగా ప్రకటించాయి.

టర్కీ విదేశాంగమంత్రి బ్రియాని నేడిక్కడ మార్షల్ టిటోతో ఇస్తాంబుల్‌కి వచ్చినతరువాత ఈ అధికార ప్రకటన జరిగింది.

రెండు దేశాల మధ్య మిలిటరీ సహకారం ఏయే రూపాల్లో వుండాలిఅన్న విషయాలన్నింటినిగురించి చాల వివరాలతో కూడిన ప్రణాళికకూడా తయారయిందట.

యుగోస్లావియా టిటో ప్రభుత్వం గ్రీసు ప్రభుత్వంతోకూడా ఇలాంటి ఒడంబడికను పటిష్టపరుచుకోబోతుంది. ఈ విధంగా టర్కీ, యుగోస్లావియా, గ్రీసు ప్రభుత్వాలు మూడూ కలిసి బాల్కన్ మిలిటరీ కూటమిగా ఏర్పడతాయి. సోవియట్, ప్రజాతంత్ర రాజ్యాలపట్ల కక్షత్వమే దీనికి ప్రధాన ప్రాతిపదిక.

కరాచీ విద్యార్థుల సమ్మె జయప్రదంగా ముగింపు

నిర్బంధంలోని విద్యార్థులందరినీ విడుదల చేయటానికి పాకిస్తాన్ ప్రధాని అంగీకారం

కరాచీ, జనవరి 25

లోగడ అరెస్టు చేయబడిన విద్యార్థులందరినీ వెంటనే విడుదలచేయటానికి పాకిస్తాన్ ప్రధాని అంగీకరించటంతో కరాచీ కళాశాల విద్యార్థులసమ్మె నేడు జయప్రదంగా ముగిసింది.

ఈ సమ్మె గురువారంనాడు ప్రారంభమైంది. సంకల్పవారం పరకు అనగా 6 రోజులు కొనసాగించవలెనని విద్యార్థులు మొదటనే నిశ్చయించారు కాని, ఈ రోజు ప్రధాని నజీముద్దీన్ ఒక ప్రకటన చేశాడు. అరెస్టు చేయబడిన విద్యార్థులందరినీ వెంటనే విడుదల చేస్తానని, విద్యార్థులపై కేసులన్నీ ఉపసంహరించబడతాయని నజీముద్దీన్ అన్నాడు. ఈ సమ్మెలో పాల్గొన్న విద్యార్థులపై ఎట్టి చర్యలు తీసుకోబడవని, కూడా ప్రధాని హామీ యిచ్చాడు.

జనవరి 7 వ తేదీన జీతాల తగ్గింపు దశకు విద్యార్థులు చేసిన ప్రదర్శనపై పోలీసులు తుపాకులు కాల్చటంతో ఈ ఆందోళన ప్రారంభమైన విషయం పాఠకులకు విదితమే. అసలు సమస్య ఐన జీతాల తగ్గింపు విషయమై, ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నదని ఒక ప్రకటన రెండు రోజుల క్రితమే వెలువడ్డది.

విద్యార్థులపై 'నైతిక' పునరుద్ధారకుల జులుం

రాజాజీ అభిప్రాయం

మద్రాసు, జనవరి 25

'నైతిక పునరుద్ధరణ' సంఘం స్వయం పాన్ని బట్టబయలుచేస్తూ కరపత్రాలు పంచిపెడుతున్న విద్యార్థులపై చేయి చేసిన విషయాన్ని విచారించి మద్రాసు స్టూడెంట్స్ అర్గనైజేషన్ వారు ముఖ్యమంత్రి రాజగోపాలాచారి గారికిచ్చిన మెమొరాండమునకు సమాధానంగా విద్యార్థి అర్గనైజేషన్ అధ్యక్షుడికి తగిలపత్రాలు పంచిపెట్టవద్దని సలహాయిస్తూ రాజాజీ వ్రాసినట్లుగా తెలుస్తున్నది.

దూరదేశంనుంచి మనదేశం వచ్చి ప్రశాంతంగా జీవిస్తున్నారులను గురించి ప్రచారం చేయబడుతున్నప్పుడు విద్యార్థులు వారి అదర్శాలను విస్మరిస్తూ, కరపత్రాలు పంచిపెట్టటం సంచిదికాదని, కాశ్మీర్ స్వాతంత్ర్యం ఉన్నప్పటికీ "శాంతియుతంగా ప్రవర్తించే" విదేశీయులనికి భంగం కలుగచేసే వారితో తగాదాలు తెచ్చుకోకూడదని రాజాజీ సలహాయిచ్చినట్టు తెలుస్తున్నది. (ఎ ఎ)

విద్యార్థుల సమాధానం

మద్రాసు, జనవరి 25

"నైతిక పునరుద్ధరణ" సంఘం వారు నిన్న సాయంత్రం రాజాజీ హాలులో 'బహిరంగ సభ' జరుపుటకు నిశ్చయించి కొంతమంది 'పురప్రముఖులకు' మాత్రమే ఆహ్వానాలు పంపి సభను జరుపుకున్నారు. యథావిధి విద్యార్థులు ఈ నైతిక పునరుద్ధరణసంఘం బండారాన్ని గురించి కరపత్రాలు పంచిపెట్టారు.

ప్రశాంతంగా రాజాజీ హాలుచుట్టూ కరపత్రాలు పంచిపెడుతుండగా యిది వరకే మద్రాసు విద్యార్థిపై చేయిచేసిన "బ్రిటిషు దాస్ కర్కర్ల నాయకులు" డంకన్, కానన్ అనేవారు విద్యార్థులు ప్రాసిక్యూట్ చేయబడతారని బెదరించారు. అంతట విద్యార్థులు అది బ్రిటిష్ అమెరికా దేశాల్లో న్యాయమయితే అయిపుండేకచ్చితంగా ఇండియాలో అట్టి న్యాయంలేదని, పైపెచ్చు ఆ ప్రతినిధికి ప్రాసిక్యూట్ చేయవచ్చని తిరుగు సమాధానం చెప్పగా నోరుమూయక తప్పినదిగాడు.

అంతట విద్యార్థులు సభలో ప్రశాంతంగా కూర్చుని సంకేతాలకు జవాబివ్వకుండా ప్రశ్న అడుగగా సభలో సమాధానాలివ్వబడవని, అనగా మరుసటి రోజు పంపిన సంభాషణద్వారా సంకేతాలు నివృత్తి చేసుకోవాలని నైతిక పునరుద్ధరణవారు జవాబు చెప్పారు. (ఎ ఎ)

ఉత్తర కొరియాపై తిరిగి విషక్రిమి ప్రయోగం

టోకియో, జనవరి 25

డిసెంబరు 31 వ తేదీన ఉత్తర కొరియాలోని హోయాన్ ప్రాంతంపై జరిపిన ఒక విమాన దాడిలో అమెరికా వారు విషక్రిములను ప్రయోగించినట్లు పరిశోధన ఫలితంగా బయటపడిందని పీప్యాంగ్యాంగ్ రేడియో ప్రకటించింది.

సింధ్రీ ఎరువుల ఫ్యాక్టరీ ఉత్పత్తి

సింధ్రీ, జనవరి 25

ఈ నెల 10 వ తేదీలో దాదాపు రెండు లక్షల అమోనియం సల్ఫేట్‌ను సింధ్రీ ఎరువుల ఫ్యాక్టరీ ఉత్పత్తి చేసినట్లు ఫాక్టరీ మేనేజ్‌మెంటు ప్రకటన తెలుపుతోంది.

దీనివలన 6 కోట్ల రూపాయల విదేశాలకు తరలిపోకుండా ఇండియా ప్రభుత్వం కాపాడగలుగుతోంది.

హిందీభాషా వ్యాప్తికి దోహదం

చేయాలని విజయలక్ష్మి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 25

హిందీ వ్యాప్తికి కృషిచేయడం కూడా తాను ఒక సేవారంగంగా పరిగణిస్తున్నానని శ్రీమతి విజయలక్ష్మిపండిట్ యిక్కడ ఢిల్లీరాష్ట్ర సాహిత్య సమ్మేళన ప్రథమ మహాసభను ప్రారంభిస్తూ అన్నారు.

విశాలమైన ఖాళీ అవకాశంగలవారే జాతీయ భావనయొక్క ప్రాముఖ్యతను తెలుసుకోగలుగుతారని ఆమె అన్నారు. మన భాష, సాహిత్య సంస్కృతులను అభివృద్ధి కావింపతరకూ మనం మనకు లభించిన వారిగానే పరిగణించబడతామన్నారు.

వాంచూ పర్యటన

(1 వ పేజీ తరువాయి)

జన సంఘంవారికి దెబ్బలు తగిలాయి. అనంతరం తిరిగి యుద్ధజన సంఘం, కమ్యూనిస్టుపార్టీ పెద్దపూరేగింపరిపారు. వాంచూ ఇక్కడుండి కెంకటగిరి మీదుగా తిరుపతి బయలుదేరి వెళ్లారు.

రాజధానిగా నెల్లూరు

వాంచూకు నెల్లూరు మున్సిపల్ కౌన్సిల్ సమర్పించిన మెమొరాండంలో ఆంధ్రులకు మద్రాసుపై హక్కు వున్నదని, ఆంధ్రదేశంలో రాజధానికి అనువైన పట్టణం లేదని తెలిపారు. అందుచేత ఆంధ్రరాజధానిని, హైకోర్టును మద్రాసులోనే వుంచాలని సూచించారు. బార్ అసోసియేషన్ వారు తమ మెమొరాండంలో మద్రాసు నగరాన్ని కూడనది పరిహద్దుగా విభజించి, ఉత్తరభాగాన్ని ఆంధ్రరాష్ట్రానికి, దక్షిణ భాగాన్ని శేషించిన రాష్ట్రానికి ఇవ్వాలని కోరారు. అలా కాకపోతే 20 ఏళ్ళపాటు మద్రాసులో ఆంధ్రరాజధాని వుంచాలని సూచించారు. ఇదుకుగూడ అంగీకరించకపోతే, సర్కారుజిల్లాలకు, రాయలసీమకు మధ్యలోవున్న నెల్లూరును రాజధానిగా చేయాలన్నారు.

రెడ్‌క్రాస్ సొసైటీ, భారతసేవక సంఘం, స్త్రీల మహాసభల తరపున కొంతమంది మహిళలు మెమొరాండం సమర్పిస్తూ, మద్రాసును ఆంధ్రరాజధానిగా అంగీకరించకపోతే నెల్లూరు నే రాజధాని చేయాలన్నారు. నెల్లూరులో నీటిసప్లయి సమృద్ధిగా వుందని విన్యాసంలో మిగుల జిల్లాఅని తెలిపారు. 11 ఆంధ్ర జిల్లాలను దృష్టిలో వుంచుకున్నపుడు నెల్లూరుకంటె విజయవాడే కేంద్రస్థానమైనప్పటికీ, అక్కడ మంచినీటి సప్లయి బాగావున్నప్పటికీ, ఆంధ్రదేశంలోఅన్ని ప్రాంతాలకంటె విజయవాడలో నేడిమి జాస్తిఅని వారు పేర్కొన్నారు.

24 వేల సంతకాలతో నిడదవోలులో మహజరు

నిడదవోలు, జనవరి 25

విశాఖ పట్టణం నుంచి నెల్లూరు వెడుతున్న జస్టిస్ వాంచూ కలకత్తా మెయిలులో నిన్న సాయంత్రం ఇక్కడికి రాగానే, స్టేషన్‌లో వేలాదిప్రజలు ఉగాదిజాతికి ఆంధ్రరాష్ట్రం నిర్మించాలని, విజయవాడలో రాజధాని వుంచాలని నినాదాలు చేశారు. పోస్టర్లుకూడా ప్రదర్శించారు.

వాంచూ అయటికి వచ్చి ఎత్తయిన అల్లయిదాన నిలుచుండి ప్రజలందరకు తమను చూడటానికి అవకాశం ఇచ్చారు. కమ్యూనిస్టు జాయకు దుసోరి జానకాయణమూర్తిగారుమాంచూకు మెమొరాండం సమర్పిస్తూ, మద్రాసును ఉమ్మడి రాజధాని చేస్తే, ఆంధ్రులకు, తమిళులకు మధ్య విద్వేషాలు రేగుతాయని, ఆంధ్రదేశంలోని ప్రజలకు కూడ అదిఅందుబాటులోవుండదని తెలిపారు. కేంద్రస్థానంలోవున్న విజయవాడలో రాజధాని పుట్టడం సమంచితమన్నారు. పశ్చిమ గోదావరిజిల్లాలో 82 గ్రామాలలో 24 వేలమంది సంతకాలు చేసిన మెమొరాండంను ఆయన వాంచూకు సమర్పించారు.

"రాయలసీమలో రాజధాని వుంచితే మాకు అభ్యంతరం లేదు" అని కమ్యూనిస్టు జాయకుడు సుందరయ్యగారు చెప్పలేదా అని వాంచూ అడుగగా, రాయలసీమ వాసులకు ప్రధానంగా ఆహారం అవసరమని, జానకాయణమూర్తి గారు జవాబు చెప్పారు. గుమిగూడినవారిలో కొందరు రాయలసీమలో పెట్టినా తమకభ్యంతరం లేదన్నారు.

జిల్లా యువజనసంఘం తరపున శ్రీ సి. హైచ్ జానకాయణమూర్తి గారు మెమొరాండం సమర్పిస్తూ తెలుగు ఉగాదినాటికి విజయవాడ రాజధానిగా, రాయలసీమలో హైకోర్టుతో ఆంధ్రరాష్ట్రం నిర్మించాలని కోరారు. వర్సాపుం తాలూకా కమ్యూనిస్టు కమిటీ, రైతు, వ్యవసాయకూలీ, యువజన, మహిళాసంఘాల తరపున కూడా మెమొరాండములు ఇవ్వబడినాయి.

పాలకొల్లు పట్టణ ప్రజల తరపున కొన్ని వేల సంతకాలతో ఒక మహజరు పాలకొల్లు యువజన, విద్యార్థి, మున్సిపల్ వర్కర్స్ సమ్మెను 16 సంఘాల తరపున ఒక విజ్ఞప్తి పత్రం సమర్పించబడ్డాయి. పాలకొల్లు మున్సిపల్ కార్మికుల తరపున మరొక వినతి పత్రం ఇవ్వబడింది. వీటన్నిటిలో ఉగాదినాటికి విజయవాడ రాజధానిగా రాష్ట్రం ఏర్పడవలసిన కోరారు.

భారతదేశంలో నిర్మించబడుతున్న దామోదర్ లోయ ప్రాజెక్టు నిర్మాణానికి, ప్రపంచబ్యాంకు కొత్త 1950000 డాలర్లు అప్పు ఇవ్వటానికి నిర్ణయించింది.

రిపబ్లిక్ దినోత్సవం

(1 వ పేజీ తరువాయి)

అంతర్జాతీయ పరిస్థితులను ప్రస్తావించి రాష్ట్రపతి యిలా అన్నారు.

మన ప్రయోజనాలకు, మన సాంప్రదాయాలకు అనుగుణ్యంగా అంతర్జాతీయ రంగంలో మనస్వతంత్ర రంగంలో మనం నిర్వహించుకుంటూ శాంతి కొరియా సమస్యపైమధ్యే మార్గకముగొనడానికి మనం ప్రయత్నం చేశాం. కాని దురదృష్టవశాత్తూ యింతవరకూ ఆ విషయంలో జయం పొందలేకపోయాం.

వివిధ దేశాల మధ్య గల విభేదాలను శాంతియుత సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకోవడానికి ప్రపంచం చేసిన ప్రయత్నం మనకు విశ్వసించతగ్గదిగా వుంది. యుద్ధ మార్గం అన్నిదేశాల ప్రయోజనాలకు క్రమేణ దరంగా పరిణమించుతుందనే విషయాన్ని గ్రహించే శాంతిశక్తి మన శక్తికొలదీ యత్నించుతున్నాం.

ఈవిధానంతోనే మనం మిలిటరీ ఒడంబడికలకు వివిధదేశాల కూటాలకు దూరంగా ఉంటున్నాం.

పాకిస్థాన్‌తో మనకుగల విభేదాలు యింతవరకూ పరిష్కారం కాన దుకు విచారపడుతున్నాం. కాశ్మీర్ సమస్య యింకా పరిష్కారం కాకుండాలాగానే ఉండిపోయింది.

స్వాతంత్ర్య పోరాట అనంతరం మన దేశం అభివృద్ధిచెందినదనటానికి రాష్ట్రపతి తన ప్రసంగంలో మూడు వత్సరాలను పేర్కొన్నారు. విదేశీయుల ఆధీనంలో వున్న దేశం ఒక జాతీయరాజ్యంగా పరిణామం చెందడంలో, మొదటిదశ పూర్తి అయిందన్నారు. ప్రజాతంత్ర సంస్థల స్థాపనతో తరువాతదశ పూర్తి అయిందన్నారు. కొత్తరాజ్యాంగంక్రింద ప్రథమ జనరల్ ఎన్నికల జరగడంతో దేశ పురోభివృద్ధిలో మూడో దశ ప్రారంభమైందన్నారు. తరువాత దేశంలో ప్రవేశ పెట్టబడిన వివిధ సంస్కరణలను ఆయన పేర్కొన్నారు.

భారత రిపబ్లిక్‌కు విదేశాదిపతుల శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, జనవరి 25

భారత రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్‌కు తమ శుభాకాంక్షలను తెలుపుతూ అనేక రాజ్యాధినాయకులు సందేశాలను పంపించారు.

స్వీడన్ రాజు, జోస్లావియా, హంగరీ, టర్కీ, ఇస్రాయిల్, బర్మా, ఇండోనేషియా అధ్యక్షులనుండి సందేశాలు వచ్చినట్లు ప్రకటించబడింది.

జపాన్ ప్రధాని నుండి కూడా ఒక సందేశం వచ్చింది.

మద్రాసులో రిపబ్లిక్ ఉత్సవాలు

గవర్నరు సైనిక వందన స్వీకారం

మద్రాసు, జనవరి 26

బిలడ్ గ్రాండ్సులో జరిగిన మిలిటరీ పెరేడ్‌తో ఈరోజు మద్రాసు నగరంలో రిపబ్లిక్ దినోత్సవాలు ప్రారంభమయ్యాయి.

గవర్నర్ శ్రీ ప్రకాశ్ సైనిక వందనం స్వీకరించారు.

సైనిక కవాతు ప్రదర్శనంలో ముఖ్యమంత్రి రాజగోపాలాచారి తదితర మంత్రులూ, మద్రాసు హైకోర్టు న్యాయమూర్తులు, ఉన్నత సివిల్, మిలిటరీ అధికారులూ పాల్గొన్నారు. "జనగణమన" అనే పాటతో కవాతు అవిచ్ఛిన్నంచ బడింది.

ఈ దృశ్యాలను దాదాపు 20 వేల స్త్రీ పురుషులు వీక్షించారు.

"రాజ్యాధికారం ప్రజలదే"

ఢిల్లీలో నెహ్రూ ప్రసంగం

న్యూఢిల్లీ, జనవరి 25

"ఇక పాలకులు, పాలితులూ అంటూ వుండరు. రాజ్యాధికారం రాజులనుండి ప్రజలకు సంక్రమించింది. ఇకనుండి ప్రజలే పాలకులు" అని ఈరోజు భారత ప్రధానినెహ్రూ ఇక్కడ ప్రసంగిస్తూ అన్నారు.

రాజధాని నగరంలో రేపు రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో ఏర్పాటుచేయబడిన జానపద నృత్యాలల్లో పాల్గొనేందుకు దేశంలోని వివిధ ప్రాంతాలనుండి వచ్చిన 500 మంది స్త్రీ పురుషులను శ్రీ నెహ్రూ కలుసుకొని అభినందించారు.

వారితో ప్రధాని ప్రసంగిస్తూ యిలా అన్నారు.

మీరు ఇండియా రాజధాని నగరమైన ఢిల్లీకి వచ్చారు. కాని ఇక్కడ రాజకీయం రాజ్యాధికారమంతా ప్రజలకే సంక్రమించింది. ఇక పాలకులు పాలితులూ అంటూలేదు. హిమాలయ పర్వతాలనుండి, కన్యాకుమారి అగ్రం వరకూ కల భూభాగమంతటినీ తమదేనని ప్రతి ఒక్కరూ భావించాలి. అందరం మనదేశసౌభాగ్యంకోసం కృషి చేయాలి.

రేపు మీరు ఇక్కడ సైనికులూ, కవులు, వైమానికులు ప్రదర్శనం చేయడం చూస్తారు. వీరంతా మన దేశాన్ని రక్షించుకొనే యిక్కడ మీరు చూసిన విషయాలన్నీ మీమీ ప్రాంతాలకు తెలియజేసి దేశ ఐక్యతకు తోడ్పడండి.

పంపాదకుడు ముద్రాపకుడు ప్రచురణకర్త — కొట్రగడ్డ రాజగోపాలరావు
ముద్రణ — స్వతంత్ర కన్‌సర్న్‌ను లిమిటెడ్‌వారి స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్సు: బకింగ్ హాం పేట విజయవాడ
సంపాదకవర్గం:— మద్దూరి చంద్రశేఖరరావు (అధ్యక్షుడు)
కంఠంపాటి సత్యనారాయణ కొట్రగడ్డ రాజగోపాలరావు

కావలెను
ఒక పురాతన జీవిత భీమా సంస్థకు ఆంధ్రజిల్లాలలో ఏజంట్లుగా పనిచేయుటకు చదువుకున్నటువంటి టీచరు, కులుకు బడిగల స్త్రీలు కావలెను. స్త్రీలు కాకున్నట్లయితే కాపు కాం 8 0/0 'విశాలాంధ్ర' బిల్డింగ్ హౌస్ పేట పోస్టు, విజయవాడకు పంపవచ్చును

27-1 53

శ్రీమారుతి సినిమా
పరదేశి
అంజలి, నాగేశ్వరరావు
మూడు ఆటలు

శ్రీరాజస్థాన్ టాకీస్
ఆదర్శం
జానకి, సావిత్రి, జగ్గయ్య, అక్కినేని
రెండు ఆటలు

శ్రీదుర్గాకళామందిరం
నాయిల్లు
నాగయ్య, రాజకుమారి, లింగమూర్తి
మూడు ఆటలు

శ్రీసరస్వతి
జగన్మోహిని
మూడు ఆటలు
ఉదయం
సముద్రసుందరి

శ్రీలీలామహల్
SCARAMOUCHE
సంచారంగుల చిత్రం
ఉదయం ఆటలో జాలరు ఆటలు

బజారు ధరలు

విజయవాడ, జనవరి 26

(మధ్యాహ్నం గం. 1.30)

బంగారం ధర

మేలిమి పొన్నూ తులం	రూ.	88-12-0
మూసా ,,		87-12 0
నగరము 1-8		61- 0-0
కెండి 100 తులములు		156- 0-0
1 తులం		1- 9-0

కృష్ణా డిస్టిక్టు ప్రొడ్యూస్ మార్కెటింగ్ బోర్డు

ధాన్యం ధరలు

24 సెంబరు	రూ	25 8-0
కంకసన్నాలు		24- 8-0
12 సెంబరు		24- 4-0
అక్కర్లు		24- 8-0
కనుము		28 12-0
రొయ్యాకులి		28-12-0

బియ్యం ధరలు

కంకసన్నాలు		55-0-0
12 సెంబరు		54 0-0
అక్కర్లు		54-0-0
కనుము		58-0-0
రొయ్యాకులి		58-0-0

అపరాలు

మినుములు 240 పౌ.		69 0-0
కందులు ,,		61- 0-0
నల్లపెసలు (పెట్టిది) 240 పౌ		61-0 0
పచ్చపెసలు 230 పౌ.		61-12-0
పెసరలు 225 పౌ.		61-0-0
ధనియాలు 90 పౌ.		28-0-0
పసుపు (పుట్టి)		95- 0-0
వెల్లుల్లి మణుగు		4-6-0
మిర్చి ,, 10 0-0 అగా		11 0-0
వేరుశెనగపప్పు 177 పౌ.		55-12-0
,, నూనె మణుగు		15-12-0
,, కేక్ 160 పౌ.		18- 8-0
,, పుడ్డింపిండి 160 పౌ.		14- 8-0
కొబ్బరికాయలు 1000		142-0-0
ప